


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 166 • పేజీలు : 8 • శనివారం 9 మార్చి 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## కలిసి పని చేయండి



- ఎన్డీఏలో చేరికపై చంద్రబాబు చర్చలు
- ఢిల్లీ నుంచే రాష్ట్ర నేతలతో ఫోన్ మంతనాలు
- పార్టీ సూచించిన అభ్యర్థులకు సహకరించాలని వినతి

అమరావతి,మార్చి 8 (ఆంధ్రపత్రిక): బీజేపీతో పొత్తు ద్వారా తిరిగి ఎన్‌డిఎలో చేరేందుకు ఆ పార్టీ పెద్దలతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సంప్రదింపులు జరుపుతున్నారు. తిరిగి ఎన్‌డిఎలో చేరాలన్న మిగతా 7లో



## రాజ్యసభకు సుధామూర్తి..

- సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ కావడం సంతోషకరమైన విషయం
- నామినేట్ చేసిన రాష్ట్రపతి ముర్ము
- శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,మార్చి 8 : ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుధా మూర్తిని ఎగువ సభకు నామినేట్ చేశారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు సుధామూర్తికి శు భాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ కావడం సంతోషకరమైన మిగతా 7లో

- 36 మందితో కాంగ్రెస్ తొలి జాబితా విడుదల
- వయనాడ్ నుంచే రాహుల్ మరోమారు పోటీ
- ఛత్తీస్‌ఘడ్ నుంచి మాజీ సిఎం భూపేశ్ భఘేల్ పేరు
- తిరువనంతపురం బరిలో మరోమారు శశిథరూర్
- తెలంగాణ నుంచి నాలుగు పేర్లు ప్రకటన
- తొలి జాబితాలో చోటు దక్కని వంశీచంద్ పేరు
- చేవెళ్ల నుంచి సునీతా మహేందర్ రెడ్డికి చోటు
- జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్
- నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్
- మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్



## కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

న్యూఢిల్లీ,మార్చి 8 : లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 36 మందితో కూడిన జాబితా విడుదలైంది. రాహుల్ గాంధీ ప్రస్తుతం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోని వయనాడ్ నుంచి మరోమారు పోటీ చేస్తారు. తొలిజాబితాలో ఆయన పేరును ప్రకటించారు. అలాగే తిరువనంతపురం నుంచి శశిథరూర్ మరోమారు పోటీ చేయనున్నారు. ఇకపోతే ఛత్తీస్‌ఘడ్ మాజీ సిఎం భూపేశభగేల్ ఎంపిగా పోటీచేయ బోతున్నారు. తాజా జాబితాలో కర్నాటక, కేరళలోనే అత్యధిక స్థానాలను ప్రకటించారు. ఇకపోతే తెలంగాణలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలకు గానూ తొలి జాబితాలో కేవలం నాలుగు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. మహబూబ్‌నగర్ మిగతా 7లో

## రెండో లిస్ట్‌లో గడ్కరీ పేరు ఉంటుందా?



న్యూఢిల్లీ,మార్చి 8 : మహారాష్ట్రలో అధికార కూటమి లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల పంపకం ఒప్పందం కుదిరిన తర్వాత బీజేపీ అభ్యర్థుల జాబితాలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేరు మొదటి స్థానంలో ఉంటుందని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. బీజేపీ విడుదల చేసిన అభ్యర్థుల మొదటి జాబితాలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేరు లేకపోవడం తెలిసిందే. నాగ్‌పూర్‌లో మిగతా 7లో

## ఎన్నికల వేళ కాంగ్రెస్‌కి ఎదురుదెబ్బ

**ఆదాయపన్ను శాఖ చర్యల నిలుపుదలకు నో**



న్యూఢిల్లీ,మార్చి 8 : లోక్‌సభ ఎన్నికలు తరుముకొస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ అకౌంట్లపై ఆదాయం పన్ను శాఖ చర్యను నిలివేయాలని కోరుతూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఐటీ అప్పిలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. అలాంటి ఉత్తర్వులు జారీ చేసే మిగతా 7లో

## ఉద్యోగాల పేరుతో రష్యా మోసం

- ఉక్రెయిన్‌తో యుద్ధానికి యువకుల తరలింపు
- అప్రమత్తం చేసిన కేంద్ర ప్రభుత్వం

7లో




## తగ్గిన సిలిండర్ల ధరలు..

- సిలిండర్‌పై వంద తగ్గించిన మోదీ
- ఎన్నికల జిమ్మిక్కు అంటూ విపక్షాల విసుర్లు



న్యూఢిల్లీ,మార్చి 8 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని మహిళలకు భారీ మిగతా 7లో

## జగన్..బీసీలకు ఏం చేశారు?



కదిరి,మార్చి 8 (ఆంధ్రపత్రిక): తమ ప్రభుత్వం ఏర్పడిన మొదటి 100 రోజుల్లో టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయిస్తామని తెదేపా జాతీయ ప్రధాన మిగతా 7లో

- జగన్‌కు ఆనాడే చెప్పా.. తగ్గేదే లేదని..
- తెదేపా బలం కార్యకర్తలు,నాయకులు..
- 2014లో కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం..
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

## ఎన్నికలొచ్చినప్పడే రాజకీయాలు..



- అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టాలి
- పాతబస్తీ మెట్రోకు శంకుస్థాపనలో సిఎం రేవంత్

హైదరాబాద్,మార్చి 8 (ఆంధ్రపత్రిక): హైదరాబాద్ పాత బస్తీ మెట్రోలైన్‌కు శుక్రవారం ఫరూక్ నగర్ డిపో దగ్గర సీఎం మిగతా 7లో

## వందలాది మత్స్యకారుల ఆందోళనలు..



- రోడ్డుపై బోటును తగలబెట్టి మత్స్యకారులు నిరసన
- సముద్రంలో వేసిన పైపు లైన్లను తొలగించండి..

కాకినాడ,మార్చి 8 (ఆంధ్రపత్రిక): కాకినాడ జిల్లా యు. కొత్తపల్లి మండలంలో మత్స్యకారులు ఆందోళన మూడో రోజుకు చేరింది. కాలుష్య పరిశ్రమల నుంచి వ్యర్థాలను విడిచిపెట్టేందుకు సముద్రంలో వేసిన పైపు లైన్లను తొలగించాలని వారు డిమాండ్ మిగతా 7లో

## చిలకలూరిపేట సభకు టిడిపి కసరత్తు

- భారీగా ఏర్పాట్లు చేస్తున్న ఇరుపార్టీల నేతలు
- బస్సుల కోసం ఆర్టీసికి విన్నవించిన పార్టీ ముఖ్యులు





అమరావతి, మార్చి 8 (ఆంధ్రపత్రిక): అసెంబ్లీ ఎన్నికలపై టీడీపీ-జనసేన కూటమి స్పీడ్ పెంచింది. ఎన్నికల ప్రచారాన్ని మరింత హోరెత్తించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రా.. కదలి.. రా పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు భారీ బహిరంగ సభలు మిగతా 7లో

## మళ్లీ వైసిపిదే విజయం



- ఏపీలో సుస్థిర ప్రభుత్వం కోసం వైసీపీకే ఓటు వెయ్యాలి...
- టిడిపి,జనసేన, బిజెపి పొత్తుపై విజయసాయి విమర్శలు..

అమరావతి, మార్చి 8 (ఆంధ్రపత్రిక): వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన - బీజేపీ పొత్తు ఖరారైన నేపథ్యంలో వైసీపీ మిగతా 7లో



## ఏపిలో శివరాత్రి వేడుకలు..

7లో

- శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు
- ఏపిలో శివాలయాలకు పోటెత్తిన భక్తజనం
- నదీ,సముద్ర స్నానాలతో తరించిన భక్తజనం
- పంచారామ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

## ఏపికి ప్రత్యేక హోదా అవసరం



- ఆ ముగ్గురిలో ఎవరికి వేసినా బిజెపికి వేసినట్లే..
- మరోమారు మోసపోతారు జాగ్రత్త..
- కాంగ్రెస్ శ్రేణులకు షర్మిల హెచ్చరిక

అమరావతి, మార్చి 8 (ఆంధ్రపత్రిక): జగన్, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఈ మూడు పార్టీలకు ఎవరు ఓటు వేసినా బీజేపీకి వేసినట్టేనని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# సౌరశక్తి

దేశంలోనే తొలిసారిగా సంపూర్ణమైన సోలార్ గ్రామంగా గుజరాత్‌లోని మొదేరా గ్రామాన్ని తీర్చిదిద్దడానికి పోయిన ఏడాది కార్యాచరణ మొదలైంది. అభివృద్ధి, పరిణామాలపై సమీక్ష జరగాల్సివుంది. గత అసెంబ్లీ ఎన్నికల వేళ, సాక్షాత్తు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈ బృహత్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. 24ఐ7 అన్నట్లుగా అన్నివేళలా అంతటా సౌరశక్తి వెలుగాలన్నది లక్ష్యం. ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతున్న కాలుష్యం,భయానకంగా మారుతున్న పర్యావరణం, ప్రబలుతున్న వింత వింత వ్యాధులు, అంతకంతకు పెరుగుతున్న విద్యుత్ ధరలు, తరిగిపోతున్న సహజవనరుల నడుమ సౌరశక్తిని సద్వినియోగం చేసుకొనే దిశగా వేసే ప్రతి అడుగూ ప్రశంసాపాత్రమే. దేశంలో సూర్యదేవాలయాలున్న అతి కొద్ది గ్రామాల్లో మొదేరా ఒకటి. సౌర్య దీప్తులు దేశంలోని ప్రతి గ్రామంలో విరగబూసినప్పుడే జాతి జ్యోతి మరింతగా వెలుగుతుంది. గుజరాత్ అభివృద్ధి నమూనాను అన్ని రాష్ట్రాలలో ప్రతిస్పందించేలా కేంద్రం కార్యాచరణ చేపట్టాలి. ప్రధాని సొంత రాష్ట్రంలోనే కాదు, అన్ని రాష్ట్రాలలోనూ సౌర గ్రామాల సంఖ్య పెరగాలి. 2014 లో మోదీని దేశ ప్రజలు ప్రధానమంత్రిగా ఎన్నుకున్న కారణాలలో గుజరాత్ అభివృద్ధి కూడా ఒక ముఖ్యమైన అంశం. 2014,2019లో వరుసగా రెండు సార్లు ప్రధానిగా ఆయనకు ప్రజలు పట్టం కట్టారంటే ఆయనపై పెట్టుకున్న విశ్వాసం మరో ముఖ్య కారణం. దానిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఆయనపై నేడు మరింతగా వుంది. మరి కొన్ని నెలలోనే సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. ఈలోపు ప్రజల్లో మరింత భరోసా నింపడం కీలకం. ఈ పదేళ్లలో దేశంలోని అనేక రాష్ట్రాలు కూడా బిజెపి వశమయ్యాయి. దానికి కారణాలు అనేకం ఉండవచ్చు,తమకు గెలుపునిచ్చిన ప్రజలు కూడా జీవితంలో గెలిచేట్లు, జీవనాలు వెలిగేట్లు చూడడం ఏలికల ముఖ్య బాధ్యత. చాలా వరకూ సహజవనరులను మనిషి తన ఆర్థిక స్వార్థంతో మట్టుపెట్టాడు. అయినా ఇంకా ఎంతో అమూల్యమైన సహజ సంపద మన చుట్టూ వుంది. ప్రణాళికా బద్ధంగా దానిని సద్వినియోగం చేస్తే జాతి ప్రగతి వేగం ఎన్నోరెట్లు ఊపందుకుంటుంది. సహజ వనరులను సద్వినియోగం చేసుకొని పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యం. ఇప్పటికీ విద్యుత్ సమస్యలు తీరడం లేదు. ముఖ్యంగా ఎండాకాలం వచ్చినా, వర్షాలు పెరిగినా పల్లెలు చీకట్లోనే మగ్గుతున్నాయి. విద్యుత్ సంస్కరణలు జరగాలని నిపుణులు మొరపెట్టుకుంటున్నా అది అరణ్యరోదనగానే మిగులుతోంది. ఈ క్రమంలో సౌరశక్తిని సద్వినియోగం చేసుకుంటూ సౌరవిద్యుత్ వాడకం పెరిగితే ఖర్చులు కూడా అదుపులోకి వస్తాయి. వృధా డబ్బు ఆదా అవుతుంది. సౌర శక్తి వాడకంపై ఇంకా చాలినంత అవగాహన ప్రజల్లో రాలేదు. సూర్యరశ్మి నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్ ను సౌరవిద్యుత్ అంటారు. 1980దశకం నుంచే సౌర విద్యుత్ వినియోగంపై అడుగులు పడడం మొదలయ్యాయి. ఉత్పత్తి చేసే ప్లాంట్ల నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయి. ఇందులో కర్ణాటకలోని పావగడ ప్రాంతం తలమానికంగా నిలుస్తోంది. మనిషి మొదలు అనేక జీవరాసులకు అందే శక్తిలో ఎక్కువ భాగం సూర్యుడిదే. ఈ శక్తి అపారమైంది. దీనిని ఇంకా ఎన్నో రెట్లు వాడుకోవాల్సి వుంది. సౌరశక్తిని సద్వినియోగం చేసుకోవడం వల్ల ఎన్నో దీర్ఘకాలిక ప్రయోజనాలు దక్కుతాయి. కాలుష్యం తగ్గిపోతుంది. పర్యావరణం పచ్చగా ఉంటుంది. ఈ ప్రపంచంలో మనం ఒక సంవత్సరం పాటు ఉపయోగించే శక్తి కంటే ఒక గంటలో వెలువడే సౌరశక్తి ఎన్నో రెట్లు ఎక్కువగా ఉంటుంది. సోలార్ వస్తువుల ధరలు ఎక్కువగా ఉండడం వల్ల ఈ ఉత్పత్తుల వినియోగం పట్ల ఎక్కువమంది శ్రద్ధ చూపించడం లేదని పరిశీలకులు అంటున్నారు. దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. సోలార్ కార్లు, బైక్‌లు పెరగాలని నిపుణులు సూచిస్తున్నారు. సౌరశక్తిని నిల్వవుంచే వ్యవస్థలు పెరగాలి. పారిశ్రామికవేత్తలను, శాస్త్రవేత్తలను, రాష్ట్ర ప్రభుత్వాలను, ప్రజలను సౌరశక్తి వినియోగం దిశగా అనుసంధానం చేయడంలో కేంద్రం మరింతగా కదలాలి. ఉత్పాదకతకు ప్రోత్సాహకాలను పెంచాలి. గుజరాత్‌లోని మొదేరా తరహా గ్రామాలను దేశంలో పెద్ద స్థాయిలో తయారు చెయ్యాలి. ముఖ్యంగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు మరింత ఆరోగ్యకరంగా సాగాలి. ప్రత్యక్ష నారాయణుడి ప్రభ దేశంలో ప్రకాశమాన మయ్యేలా గట్టి అడుగులు పడాలి

# నిజాం నవాబుపై బాంబు విసిరిన నారాయణరావ్ పవార్



ఆగడాల ప్రతిఘటనకు తెలంగాణ ఆటపట్టంటారు. ఉద్యమాలకు 'పురిటిగడ్డ'ని కూడా కీర్తిస్తుంటారు. అందుకు ఎన్నో ఆధారాలు మనకు చరిత్రలో కనిపిస్తాయి. ఆనాటి నిజాం వ్యతిరేక ఉద్యమం నుంచి నిన్న మొన్నటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు ఎన్నో సంఘటనలు అందుకు తార్కాణంగా నిలుస్తాయి. నిజాం నవాబు నిరంకుశ విధానాలు, అతని అనుయాయుల ఆగడాలను సహించలేక, భరించలేక గళమెత్తి అరిచిన వారు ఎందరో ఉన్నారు. ఎదిరించిన వారూ ఉన్నారు. స్వయంగా పోరాటానికి దిగిన వారూ ఉన్నారు. అలాంటి వారిలో నారాయణరావ్ పవార్ ఒకరు.

నారాయణరావ్ పవర్ వరంగల్ జిల్లాలోని గోవిందరాజుల గుట్టలో జన్మించారు. 1926 మార్చి 3న ఆయన జన్మించారు. తల్లి అనసూయా బాయి, తండ్రి పండరీనాథ్. వారిది తెలుగు ప్రాంతం కాదన్న విషయం వారి నామధేయాలే స్పష్టం చేస్తున్నాయి. వీరి పూర్వీకులది మహారాష్ట్ర. వరంగల్ జిల్లాలో స్థిరపడ్డారు. తల్లిదండ్రుల పుట్టుక ఇక్కడ కాపోయినా, నారాయణరావ్ పవార్ జన్మించింది ఇక్కడే కావటం వల్ల ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు వారికి బాగా వంటబట్టాయని అతని అనుయాయులు అభిప్రాయపడేవారు. అంతే కాదు, ఇక్కడి ప్రజానీకంతో ఆయన మమేకమైపోయారు. తోటి వారికి కష్టం కలిగినా, నష్టం వాటిల్లినా సహించేవారు కాదు. నిస్సహాయుల పక్షాన నిలిచేవారు. సహనం, సమతాభావం ఆయన సహజ గుణాలు. అందుకే నిజాం నవాబు నిరంకుశ, నిరాసక్తత విధానాలకు నారాయణరావ్ పవార్ సహించలేకపోయేవారు. నిజాం నవాబుల వల్ల గాని, వారి అనుయాయుల వల్ల గాని తనకు, తన కుటుంబానికి హాని జరగకపోయినా, ఆ నిరంకుశ విధానాల వల్ల ప్రజలు ఇబ్బంది పడటం సహించలేకపోయారు. నిజాం అనుయాయుల ఆగడాలను, అకృత్యాలను భరించలేక పోయారు. నిజాం ప్రాపకంతో బలపడ్డ దేశ్ముఖ్ల ఆధిపత్య ధోరణి, ఖాసిం రజ్వీ అండతో రెచ్చిపోతున్న సాయుధ రజాకర్ల ఆగడాలను తుద ముట్టించే ప్రయత్నం చేశారు. నిజాం వ్యతిరేక పోరాటం నారాయణరావ్ పవార్తోనే మొదలు కాలేదు. అంతకు ముందు నుంచి కొనసాగుతున్న నిజాం వ్యతిరేక ఉద్యమాలకు ఆయన కొంత అండగా నిలిచారు. అలా అండగా నిలవటానికి బలమైన కారాణాలున్నాయి, అనుభవాలున్నాయి. ఖాసిం రజ్వీ సైన్యం ప్రజలపై సాగిస్తున్న దురంతాలను ఆయన కళ్ళారా చూశారు. నిజాం వ్యతిరేక పోరాటాల వీరుడిగా మొగిలయ్య గుర్తింపబడ్డారు. అతన్ని అంతమొందించటానికి నిజాం సైన్యాలు వెంటాడి మరీ ఆయన్ని హత్య చేశాయి. ఆ సంఘటనను ఆయన ప్రత్యక్షంగా చూశారట. ఎదురుపడి పోరాడి ఎదుటి వ్యక్తిని హతమార్చటం వేరు, వెనుక నుంచి వెన్నుపోటు పొడిచి చంపటం వేరు. మొదటి దానిలో యుద్ధనీతి నిగూఢంగా ఉంటే, రెండవ దానిలో కల్మషం, కుటిలత్వం, కుట్ర కలగాపులగమై ఉన్నాయి. వీటికి ఎక్కడో ఒకచోట ఫుల్ స్టాప్ పెట్టాలి. లేకుంటే నిజాం నిరంకుశ, నిష్కర్ష విధానాలు విస్తృతమై ప్రజాజీవనం స్థంబించే ప్రమాదం ఏర్పడవచ్చు. నిజాం నిరంకుశల కుట్రపూరిత హత్యాకాండ ఒక్క మొగిలయ్యకే పరిమితం కాలేదు. నారాయణరెడ్డి అనే డాక్టర్ను, బ్రహ్మయ్య అనే సహచరుణ్ణి కూడా నిజాం సైన్యం హతమార్చింది. వీటిని పవార్ జీర్ణించుకోలేక పోయాడు. నిజాం నిరంకుశ పాలన నిరాఘాటంగా కొనసాగుతున్న దశలోనే 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. నిజాం పాలన నుంచి విముక్తి లభిస్తుందని అందరూ ఆశపడ్డారు. కాని అది నిరాశ అయింది. స్వాతంత్ర్యం సిద్ధించిన భారతావనికి, నిజాం పాలన పరిధికి సంబంధం లేకుండా పోయింది. ఎందరో మేధావులు ఎన్నో ఏళ్లుగా శ్రమించి, బ్రిటిష్ వారితో సుదీర్ఘ కాలం పోరాటం జరిపి, వేలాదిమంది అసువులు బాసి సంపాదించుకున్న సర్వసత్తాక స్వతంత్ర భారతంలో ఒక చిన్న భాగంలోని ప్రజలకు బాధల నుంచి విముక్తి కల్పించలేక పోయింది. స్వాతంత్ర్యం సిద్ధించాక కూడా తెలంగాణ ప్రజానీకం బాధలు తీరక, నిజాం నిరంకుశవాదుల దోపిడి ఆగక ఆక్రోశించటాన్ని పవార్ సహించలేకపోయాడు. అణిగిమణిగి బతకటం కన్నా వీరుడిగా పోరాడి మరణించటం మిన్న అనే నిర్ణయానికి వచ్చారు. మిత్రులతో కలిసి నిజాం నవాబుపై ఎదురు దాడికి దిగారు. బాలకిషన్ అనే మహనీయుడు అందించిన ఆర్థిక సాయంతో ఆయుధాలు సైతం సమకూర్చుకున్నారు. నారాయణరావ్ పవార్తో నారాయణ స్వామి, గంగారాం, జగదీశ్లు కూడా జత కలిశారు. నిజాం నవాబుపై బాంబు విసరటానికి ఈ మిత్ర బృందం పథకం సిద్ధం చేసింది.

1947 డిసెంబరు 4న (దేశానికి స్వాతంత్ర్యం లభించి నాల్గు నెలలు పూర్తి కాలేదు) నిజాం నవాబు కింగ్ కోఠి నుంచి కారులో బయల్దేరాడు. రాజు, రారాజు లాంటి నవాబుపై బాంబు విసరటానికి ఎంతో నిబ్బరం కావాలి. గుండె ధైర్యం కావాలి. అవి సమకూరటానికి ముందే ఎంతో క్షోభ అనుభవించి ఉండాలి. అవన్నీ పవార్లో నిండి ఉండబట్టే నవాబుపై బాంబు విసర గలిగాడు. నిజాం ప్రాణాలు హరించాల్సిన బాంబు గురి తప్పింది. కారు అద్దాలకు తగిలి పేలిపోయింది. తృటిలో నవాబు ప్రాణం దక్కించుకున్నాడు. జరిగిన సంఘటన సాధారణమైంది కాదు. నేరం బలమైనది. రాజ్య ధిక్కరణ, పట్టుబడితే శిక్ష ఊహించలేనంత కఠినంగా, కష్టంగా ఉంటుంది. ఆ విషయం పవార్కి ముందే తెలుసు. అయినా భయపడలేదు. పారిపోయే ప్రయత్నం చేయలేదు. నిజాం పోలీసులు చుట్టుముట్టి అరెస్టు చేస్తుంటే కించిత్ కూడా భయపడలేదు. ప్రతిఘటన లేకుండా పోలీసులకు లొంగిపోయాడు. అరెస్టు అనంతరం అనేక చిత్రహింసలకు గురి చేశారు. అయినా పెదవి విప్పలేదు. అనుచరుల ఆచూకీ పోలీసులకు చెప్పలేదు. కొద్ది రోజుల అనంతరం గంగారాంను పోలీసులు అరెస్టు చేశారు. మిగిలి న వారు ఆంధ్ర ప్రాంతానికి పారిపోయినట్లు వార్తలు వెలువడ్డాయి. వారిపై అరెస్టు వారెంటులున్నా, ఆంధ్ర ప్రాంతానికి వెళ్లి నిజాం పోలీసులు వారిని అరెస్టు చేయటానికి అవకాశం లేకుండా పోయిం ది. విచారణ అనంతరం నారాయణరావ్ పవార్కి ఉరిశిక్ష, గంగారాం కు యావజ్జీవిత ఖైదు విధించింది కోర్టు. పవార్ చర్య 'దేశభక్తి పూరితుడిగా పరిగణించి, క్షమాభిక్ష కోరే' అవకాశం ఉంది. కాని పవార్ ఆ పని చేయలేదు. ఉరికంబమెక్కటానికి, ప్రాణాలు వదలటా నికే ఆయన సిద్ధపడ్డారు. ఉరి తీయటానికి పది రోజుల గడువుంది. అభిమానులు, అనుయాయులు ఆందోళన చెందుతున్నారు. అలాంటి సమయంలో నిజాం నవాబుకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. హైదరాబాద్ రాష్ట్రంపై భారత యూనియన్ సైన్యాలు దండెత్తాయి. హైదరాబాదు వారి వశమైంది. నవాబ్ పదవీచ్యుతుడయ్యాడు. హైదరాబాద్ భారత్ యూనియన్‌లో విలీనమైంది. అటు తర్వాత సుమారు 11 నెలలకు జైలు నుంచి విడుదలయ్యారు. నారాయణ రావ్ పవార్ 2010 డిసెంబరు 9న మరణించారు.

-దాసరి ఆళ్వారస్వామి

# ఆంధ్రా ఫ్రాయిడ్ అన్నపురెడ్డి



కష్టాలు, కన్నీళ్ల మధ్య గడిపిన బాల్యం ఆయనది. కుల వివక్షతో కలిచి వేయబడ్డ సున్నిత మనసు ఆయనది. తండ్రి నిర్లక్ష్యానికి గురై, బడికెళ్లాల్సిన వయసులో గొడ్లను కాయడానికే పరిమితమై, ఒక బాలుని సగం విరిగిన పలక ముక్క పొంది, పాఠశాలలో అడుగుపెట్టిన ఆయన ఆ తర్వాత కాలంలో విద్యాధికుడై మనస్తత్వ శాస్త్రంపై, బౌద్ధధమ్మంపై ఎన్నో ప్రామాణికమైన గ్రంథాలు విరచించిన ప్రతిభా శాలిగా నిలిచారు. ఎంతో మందికి విజ్ఞానపు వెలుగులు అందించారు. పదహారేళ్ల సుదీర్ఘకాలం మిసిమి పత్రికకు సంపాదకునిగా పని చేశారు. ఒక మనో విజ్ఞాన శాస్త్రవేత్తగా, సామాజిక శాస్త్రవేత్తగా, విశ్లేషకునిగా, బౌద్ధ తత్వవేత్తగా, సాహిత్య విమర్శకునిగా, భాషా శాస్త్రవేత్తగా, అనువాదకునిగా, సంపాదకునిగా... లోతైన అంతర దృష్టినీ, పాండిత్యాన్నీ కలిగిన వ్యక్తిగా పేరెన్నిక గన్నారు. ఆయనే "ఆంధ్రా కార్ల్ మార్క్స్" గా గుర్తింపును పొందిన అన్నపురెడ్డి. గుంటూరు జిల్లా తెనాలి తాలూకా తూములూరు గ్రామంలో అన్నపరెడ్డి తన అమ్మమ్మ గారింట్లో 1933, ఫిబ్రవరి 22న పుట్టారు. తల్లి గోవిందమ్మ, తండ్రి అప్పిరెడ్డి. అన్నపరెడ్డి ఏడాది బిడ్డగా ఉన్నప్పుడే అతని తల్లిని ఆత్మ కూరులో ఉన్న తన ఇంటి నుంచి తండ్రి వెళ్లగొట్టాడు. దాంతో ఆమె నిస్సహాయస్థితిలో అన్నపరెడ్డిని చంక నెత్తుకుని పుట్టిల్లు చేరి, తల్లీ తండ్రీ తానై, అన్నపరెడ్డిని పెంచింది. నిరుపేద కుటుంబం రెక్కాడితేగానీ డొక్కాడని పరిస్థితి. ఎన్నోరకాల ఈసడింపుల మధ్య బాల్యం సాగింది. నాలుగైదేళ్ల వయసులోనే గొడ్లకాపరిగా జీవితం మొదలైంది. నెలకు రెండు రూపాయలొచ్చే గొడ్లకాపరి పనిలో అన్నపరెడ్డి ఉండి పోవడంతో అతని చదువు గురించి ఎవరూ పట్టించు కోలేదు. రోజుకు ఒక అణా (రూపాయిలో 16వ వంతు)కి కూలీకి వెళ్లే మా అమ్మ, ఒక కాణీ (రూపాయిలో 64వ వంతు) పెట్టి పలక కాని బడికి పంపలేక పోయింది. ఆమె నిరక్షరి కావటంతో నన్ను బడికి పంపాలనే ఆలోచనా ఆమెకు పొడమలేదు. పక్కింటి పిల్లవాని పెద్ద పలక పగిలి రెండు చెక్కలైతే... ఒక చెక్క నాకిచ్చి వాడు నన్నా బడికి వాడు నన్ను ఆ బడికి తీకు పోయిన సంఘటన జీవితంలో మరిచి పోలేనేదని ఒక సందర్భంలో పేర్కొన్నారు. సమాజంలో కుల, మతాలు అంటే ఏమిటో తెలియని రోజుల్లోనే చిన్ననాడే అన్నపరెడ్డికి కుల వివక్ష ఎదురైంది. ఎప్పుడూఎవరి జీవితమూ పూల బాట కాదు. అలాగని ముళ్లబాటా కాదు అని ఆయన నమ్మేవారు. బాల్యం నుంచీ ఎదురైన ఎన్నో జీవితానుభవాలు అన్నపరెడ్డిలో ఆలోచనా వికాసానికి పునాదులు వేశాయి. అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ప్రముఖ రచయిత, తత్త్వవేత్త, అధ్యాపకుడు, సంపాదకుడు, బౌద్ధమతావలం. ఫ్రాయిడ్‌ను తెలుగు చేసిన వాడిగా, 'మిసిమి' సంపాదకుడిగా, బౌద్ధ రచనల మీద విశేష కృషి చేసి తన పేరునే అన్నపరెడ్డి బుద్ధ ఘోష డుగా మార్చుకున్న 'కళారత్న', 'బౌద్ధరత్న', 'సద్ధర్మ మహొపా ధ్యాయ' అన్నపురెడ్డి వెంకటేశ్వర రెడ్డి. అయన 1933, ఫిబ్రవరి 22వ తేదీ మహాశివరాత్రి నాడు, గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం తూము లూరు గ్రామంలో జన్మించారు. విద్యాభ్యాసం కొల్లిపర హైస్కూల్లో, గుంటూరు హిందూ కళాశాల, ఆంధ్ర విశ్వ విద్యాలయం వాల్తేరులలో గడచింది. తెనాలిలోని వి.యస్. ఆర్. కళాశాల, వి.యస్.ఆర్ -యన్.వి.ఆర్. కళాశాల, గుంటూరు లోని జె.కె.సీ. కళాశాలలో 1957 నుండి 1991 వరకు అధ్యాపకుడి గా సామాజిక శాస్త్రాలను బోధిం చారు. ఆ తరువాత వడ్లమూడి లోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో కొంతకాలం పనిచేశారు. 'మిసిమి' మాసపత్రిక సంపాదకునిగా 1996 - 2011ల మధ్య వ్యవహరించారు. అన్నపరెడ్డి తాము అధ్యయనం చేసిన అంశాలపై విస్తృతంగా రచనలు చేశారు. మొత్తం 83 గ్రంథాలు, 16 వేల పుటల్లో అవి పాఠకులకు అందుబాటులో ఉన్నాయి. వీటిలో పలు పుస్తకాలు పదుల సంఖ్యలో పునర్ముద్రణలు పొందాయి. పలు విశ్వ విద్యాల యాల్లో పాఠ్య పుస్తకాలుగా, రిఫరెన్స్ గ్రంథాలుగా ఉన్నాయి. బౌద్ధాన్ని కూలంకషంగా అధ్యయనం చేసిన ఆయన తన జీవితాచరణని బౌద్ధానికే పూర్తిగా అంకితం చేశారు. 1988లో రాసిన 'మానవీయ బుద్ధ' పుస్తకం మొదలుకుని, కొన్ని నెలల కిందట వెలువడిన 'అంగుత్తర నికాయం' సంపుటాల వరకూ ఆయన రాసినన్ని బౌద్ధ గ్రంథాలు దేశంలోనే ఇంకే భాషలో కూడా ఎవరూ రాయలేక పోవడం విశేషం. అన్నపరెడ్డి తన స్వీయ చరిత్రను 'అనాత్మవాది ఆత్మకథ (అలాత చక్ర)' పేరుతో రాశారు. శాంతియుత సమాజానికి బుద్ధుని బోధనలే శరణ్యమని ఆయన చెప్పే వారు. బౌద్ధమతం అవలంబించిన తర్వాత అయన "అన్నపరెడ్డి బుద్ధఘోషుడు" అనే పేరుతో కూడా రచనలు చేశారు. ఇతనికి "బుద్ధరత్న", "సద్ధర్మ మహొపా ధ్యాయ" అనే బిరుదులు ఉన్నాయి. మొత్తం 75కు పైగా రచనలు చేశారు. విశాఖలో డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తార్కిక ఆలోచనలను పంచుకున్నారు. చదువు పూర్తయ్యాక తెనాలిలోని వియస్ఆర్ కాలేజీలో తర్కశాస్త్ర అధ్యాపకునిగా ఉద్యోగంలో చేరారు. అక్కడే ప్రముఖ రచయిత, విద్యావేత్త జివి కృష్ణారావుతో పరిచయం, స్నేహం అతనికి పెంపొందాయి. తనలోని సృజనాత్మకతకు ఆయనే ప్రేరణ అంటారు అన్నపరెడ్డి. బాల్య, కౌమారదశల్లో ఎదురైన సమాజ అసమానతలు, అవమానాలు అన్నపరెడ్డిని హేతువాదం వైపు నడిపించాయి. త్రిపురనేని రామస్వామి రాసిన శంభూక వధ, యథార్థ రామాయ ణం, యథార్థ ప్రహ్లాద చరిత్ర, సూత పురాణం వంటివాటిని అన్నపరెడ్డి అధ్యయనం చేశారు. ఊరి రచ్చబండ మీద చెప్పే పురాణ ప్రసంగాలకు అడ్డుతగిలి, హేతు దృష్టితో ప్రశ్నలు వేసేవారు. అలా హేతు వాదినయ్యాను, నాస్తికుడిని అయ్యాను. ఈ రెండింటితో పాటు తరవాత బుద్ధుడు వచ్చి, నన్ను అనుభవిక వాదినీ, మానవతా వాదినీ చేసాడని ఆయన పేర్కొన్నారు. .చదువుకునే రోజుల్లోనే సిగ్మండ్ ఫ్రాయిడ్ సిద్ధాంతాలపై నిశితంగా అధ్యయనం చేశారు. మనో విజ్ఞాన శాస్త్రాన్ని అవపోశన పట్టారు. కాలేజీ మాగజైన్‌కు 'ఫ్రాయిడిన్ థియరీ ఆఫ్ సెక్సువా లిటీ' అనే వ్యాసాన్ని రాశారు. ఇది పలువురి ప్రశంసలందు కున్నారు. సహాధ్యాయిలు ఆయన్ని 'ఆంధ్రా ఫ్రాయిడ్' అని పిలవడం ప్రారంభించారు. అయితే తన అధ్యయనాన్ని అన్నపరెడ్డి అక్కడితో ఆపలేదు. ఆ ప్రేరణతోనే 'స్వప్న సందేశం' అనే పుస్తకాన్ని రాశారు. సిగ్మండ్ ఫ్రాయిడ్ కలలకు అర్థం చెప్పడం ఎలా? నాగరికత దాని అపశృతులు, మనసు-మర్మం, మనసు గతినే మార్చిన ఫ్రాయిడ్..' తదితర పుస్తకాలను రాశారు. "నా ఉద్దేశంలో చాలామంది రచయితలు - అందరూ అని అనను - గానుగెద్దు పోకడలనే పోతున్నారు రోకంటి పాట పాడుతున్నారు. తమ స్వతంత్ర విచార ధారను సాగించలేక పోతు న్నారు. మౌలిక ప్రశ్నలను లేవనెత్త సాహసించలేక పోతున్నారు. బ్రతుకు వెనుక దాగివున్న రహస్య సూత్రం ఏమిటి?... ఏ రచయితా ఆలోచించడం లేదు"...అని అభిప్రాయాన్ని పదేపదే వ్యక్తం చేస్తుండే వారు. అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(84) 2021 మార్చి 9న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

రామ కిష్టయ్య సంగన భట్ల

# ఓటే యువత ప్రజాస్వామ్య ప్రాతినిధ్యానికి తొలి మెట్టు

భారత సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు కూడా రంగం సిద్ధమైంది. 2004 లెక్కల ప్రకారం 57 శాతం ప్రాతినిధ్యం ఉన్న యువ జనాభాలో 6 శాతం మంది మాత్రమే చట్ట సభల్లో ఉన్నారు. 20 ఏళ్ళు గడిచినా పరిస్థితి దీనికి భిన్నంగా లేదు. 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 67కోట్ల జనాభా ఉన్న దేశంలో యువకుల హక్కుల ప్రాముఖ్యత, వారికి అవసరమైన ప్రాతినిధ్యంపై యంగ్ ఇండియా ఫౌండేషన్ ద్వారా, భారత ప్రభుత్వం ద్వారా ప్రచారం జరుగుతోంది. దీనికి విరుద్ధంగా ప్రతి ఒక్కరు తమ భవిష్యత్తు ను నిర్మించుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు, వారి జీవన శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నారు, వారి తలిదండ్రులు సైతం తమ సంతానం తమ పనితో పాటు దేశ సామాజిక కార్యక్రమాలకు సహకరించాలని కోరుకోవడం లేదు, ఎందుకంటే నేటి వాతావరణం ఇలా ఉంది. భారత ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యం ఇప్పుడు ఆసక్తికర చర్చనీయాంశమైంది. యువత భాగస్వామ్యాన్ని ప్రభావితం చేసే కొన్ని అంశాలు ఓటరు నమోదు, ఎన్నికలలో పోలింగ్ శాతం, వివిధ పౌర, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం. దీనివల్ల దేశ భవిష్యత్తు ఆశాజనకంగా మారుతుంది. ప్రజాస్వామ్యం ప్రేక్షకులు కూర్చుని తిలకించే క్రీడ కాదు, ఇది ఎవరి భవిష్యత్తుకు వారే జవాబుదారీగా మారి వ్యక్తిగతంగా పాల్గొనే కార్యక్రమం. పని చేసే, పటిష్టమైన ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరమైన విద్యావంతులు, భాగస్వామ్య అనుచరులు, విద్యావంతులైన, నైతికంగా ఆధారితమైన యువనాయకత్వం అవసరం.

**అనేక కారణాల వల్ల భారతదేశంలో జాతీయ నిర్మాణానికి ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యం చాలా కీలకం:...**

**ప్రాతినిధ్యం మరియు వైవిధ్యం:** భారతదేశ జనాభాలో యువత గణనీయమైన భాగాన్ని కలిగి ఉన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో వారిని భాగస్వామ్యం చేయడం వలన నిర్ణయాత్మక ప్రక్రియలో విభిన్న దృక్కోణాలు, ఆలోచనలు ప్రాతినిధ్యం వహిస్తాయని నిర్ధారిస్తుంది, ఇది మరింత సమగ్రమైన మరియు సమగ్ర విధానాలకు దారి తీస్తుంది.

**ఆవిష్కరణ మరియు సృజనాత్మకత:** యువకులు తరచుగా తాజా ఆలోచనలు, ఆవిష్కరణలు యథాతథ స్థితిని సవాలు చేయడానికి ఇష్టపడతారు. వారి శక్తి సృజనాత్మకత సంక్లిష్ట సమస్యలకు కొత్త పరిష్కారాలను కనుగొనడంలో, వివిధ రంగాలలో పురోగతి, అభివృద్ధికి దోహదం చేస్తాయి. సామాజిక, ఆర్థిక అభివృద్ధి: ప్రజాస్వామ్యంలో యువతను నిమగ్నం చేయడం వారి జీవితాలను నేరుగా ప్రభావితం చేసే విధానాలను రూపొందించడంలో చురుకుగా పాల్గొనేందుకు వీలు కల్పిస్తుంది. ఈ ప్రమేయం సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సమర్థవంతమైన వ్యూహాలను రూపొందించడానికి దారితీస్తుంది, యువ జనాభా అవసరాలు, ఆకాంక్షలను పరిష్కరించవచ్చు.

**సాధికారత, పౌరవిద్య:** ప్రజాస్వామ్యంలో పాల్గొనడం బాధ్యత, పౌర కర్తవ్యం, రాజకీయ అవగాహనను పెంపొందించడం ద్వారా యువకులను శక్తివంతం చేస్తుంది. ఇది, ఒక దేశ స్థిర అభివృద్ధికి అవసరమైన సమాచారం, నిశ్చ యం ఉన్న పౌరులను యువ నాయకత్వం సహాయపడుతుంది.

**దీర్ఘకాలిక స్థిరత్వం:** ప్రజాస్వామ్య ప్రక్రియలలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం దీర్ఘకాలిక రాజకీయ స్థిరత్వానికి పునాదిని ఏర్పరుస్తుంది. ఇది సామాజిక అశాంతి లేదా రాజకీయ అస్థిరత అవకాశాలనును తగ్గిస్తుంది, ప్రజాస్వామ్య సూత్రాలకు నిబద్ధత భావాన్ని కలిగిస్తుంది.



**సాంకేతికత - అనుసంధానం:** భారతదేశంలోని యువత తరచుగా సాంకేతిక పురోగతిలో ముందంజలో ఉన్నారు . సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా బాగా కనెక్ట్ అయ్యారు. ఈ సాంకేతికతలను ఉపయోగించుకోవడం ద్వారా కమ్యూనికేషన్, సమీకరణ, ఆలోచనల మార్పిడిని మెరుగుపరచవచ్చు, మరింత డైనమిక్ ప్రతిస్పందించే ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించవచ్చు.

**వంతెన :** ప్రజాస్వామ్యంలో యువత ప్రమేయం తరతరాల మధ్య సంభాషణ సహకారాన్ని సులభతరం చేస్తుంది. ఇది వివిధ వయస్సుల మధ్య అనుభవాలు, జ్ఞానం విలువల మార్పిడికి అనుమతిస్తుంది, బంధన, పరస్పర అనుసంధాన సమాజాన్ని ప్రోత్సహిస్తుంది.

**విశ్వ మానవ దృక్పథం :** యువత భాగస్వామ్యం జాతీయ సమస్యలకు ప్రపంచ దృక్పథాన్ని తెస్తుంది. మనం జీవిస్తున్న ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉన్న ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకుని, అంతర్జాతీయ వ్యవహారాలు, వాణిజ్యం, సహకారంతో అవగాహన ద్వారా భారతదేశ విశ్వ దృక్పథానికి యువత దోహదపడవచ్చు.

**భవిష్యత్తుకై పెట్టుబడి:** యువత దేశానికి భవిష్యత్తు నాయకులు, వ్యవస్థాపకులు, నిపుణులు. వారి రాజకీయ విద్య, అభివృద్ధిపై దృష్టి పెట్టడం భారతదేశం దీర్ఘకాలిక శ్రేయస్సు స్థిరత్వంలో పెట్టుబడి పెట్టడమే. కొంతమంది యువకులు సాంప్రదాయ రాజకీయ పార్టీలతో చురుకుగా పాల్గొంటారు, యువజన విభాగాలలో చేరతారు లేదా పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటారు. వారు విధాన చర్చలకు దోహదపడవచ్చు, ఈవెంట్‌లను నిర్వహించవచ్చు మరియు స్థానిక కార్యాలయానికి కూడా పోటీ చేయవచ్చు. వివిధ ప్రచారాలు సంస్థలు ఎన్నికలలో నమోదు చేసుకోవడానికి, ఓటు వేయడానికి యువతను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తున్నాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనడం లోని ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి వారు సోషల్ మీడియా, విద్యా కార్యక్రమాలు కమ్యూనిటీ ఈవెంట్‌లను ఉపయోగిస్తున్నారు. భారతదేశంలో జాతీయ నిర్మాణం కోసం ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్య ప్రాముఖ్యత సమ్మిళిత పాలన, ఆవిష్కరణ, రాజకీయంగా అవగాహన బాధ్యతాయుతమైన పౌరుల అభివృద్ధికి అనుగుణమైనది. దేశం ఎదుర్కొంటున్న అభివృద్ధి చెందుతున్న సవాళ్ల, అవకాశాలను పరిష్కరించడానికి వారి క్రియాశీల ప్రమేయం చాలా అవసరం. చరిత్రలో, యువకులు నిరసనలు సామాజిక ఉద్యమాలలో గణనీయమైన పాత్ర పోషించారు. యువత నేతృత్వంలో అభివృద్ధి చెందిన దేశాలలో వాతావరణ సమ్మెలు, జాతి, లింగ సమానత్వం కోసం వాదించే ఉద్యమాలు ఎన్నో జరిగాయి. సమాజ సేవలో పాల్గొనడం స్వయంసేవకంగా యువత ప్రజాస్వామ్యంలో పాలుపంచుకోవడం మరొక మార్గం. స్థానిక సమస్యలను పరిష్కరించడం ద్వారా వారి కమ్యూనిటీలకు సహకరించడం ద్వారా, యువకులు సమాజం యొక్క మొత్తం శ్రేయస్సు మరియు అభివృద్ధికి చురుకుగా సహకరిస్తారు. ప్రజాస్వామ్యంలో యువతకు సాధికారత కల్పించడం అనేది భవిష్యత్‌లో పెట్టుబడి పెట్టడం మాత్రమే కాదు ఇది వైవిధ్యమైన స్వరాలను కలుపుకొని చైతన్యవంతమైన సమాజాన్ని రూపొందించే వర్తమానానికి నిబద్ధత, ప్రజాస్వామ్యపు వెలుగు. ఈ జ్వాల రాబోయే తరాలను మరింత ప్రకాశవంతంగా వెలిగేలా చేస్తుంది. రాజకీయాల్లో చేరడం పౌర విద్యకు అవకాశం కల్పిస్తుంది. యువత చురుకుగా పాల్గొనడం ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేస్తుంది. యువత తమ ఆకాంక్షలు విలువలకు అనుగుణంగా భవిష్యత్తును రూపొందించడంలో చురుకుగా దోహదపడుతుంది. వీటికి తొలి అడుగు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి మద్దతుతోనే ప్రారంభమౌతుంది. అది ఓటు హక్కుని వినియోగించుకోవడం అనే ముందడుగుతోనే సాధ్యమౌతుంది.

శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల

# హాస్టల్ బ్లాక్ ప్రారంభం





**తిరుమల, మార్చి 8 , ఆంధ్రపత్రిక :** తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో ఉన్న హరిణి హాస్టల్ బ్లాకులో అదనంగా నిర్మించిన భవనాన్ని శుక్రవారం టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి ప్రారంభించారు. ముందుగా అర్చకులు నూతన భవనం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం నూతన భవనం ప్రాంగణంలో ఛైర్మన్, జెఇఓ వీరబ్రహ్మం కలిసి మొక్కలు నాటారు. హాస్టల్ భవనంలోని గదుల్లో విద్యార్థినులకు కల్పించిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రూ.14 కోట్ల వ్యయంతో నాలుగు ఫ్లోర్లతో నూతన భవనం నిర్మించినట్టు తెలిపారు. దీంతో మొత్తం 112 గదుల్లో 672 మంది విద్యార్థినులకు అదనంగా బస కల్పించే వెసులుబాటు కలిగిందని చెప్పారు. ఇందులో 5 స్టడీ రూమ్‌లు, రిక్రియేషన్ హాలు, 105 స్నానపు గదులు, 105 మరుగుదొడ్లు ఉన్నాయన్నారు. కళాశాలలో మొత్తం 2800 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారని, నూతన భవనం నిర్మాణంతో మొత్తం 1850 మందికి హాస్టల్ వసతి సమకూరిందని చెప్పారు. టీటీడీ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులందరికీ హాస్టల్ వసతి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు జ్ఞానసముపార్జన కోసం ఇతర పుస్తకాలను కూడా చదవాలన్నారు. ఒక మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానమని చెప్పారు. పుస్తక పఠనం ద్వారానే తనకు విషయ పరిజ్ఞానం పెరిగిందన్నారు. విద్యార్థి దశలో సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే జీవితకాలం సౌకర్యవంతంగా ఉండొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జెఇఓ వీరబ్రహ్మం, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, సీపీఆర్ఓ డాక్టర్ టి.రవి, ఇఇ ప్రసాద్, డీఇఓ .డాక్టర్ ఎం.భాస్కర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నారాయణమ్మ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**హిందూపురం, మార్చి 8 (ఆంధ్ర పత్రిక) :** మునిసిపల్ పరిధిలోని సడ్లపల్లిలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మా ణానికి భారీగా విరాళాలను అందజేస్తున్నారు. అందు లో భాగంగా శుక్రవారం ఆలయ నిర్మాణానికి సడ్లపల్లి గ్రామానికి చెందిన బీరయ్య అంజినప్ప, కృష్ణప్పరామి రెడ్డి, లింగయ్య మల్లప్ప, లింగయ్య సంజీవప్ప, బి కే వెంకటేష్ రెడ్డి బీసీ కృష్ణారెడ్డి, ఆర్ టి దయాకర్ రెడ్డి ఆర్ తిమ్మారెడ్డి ఒక్కొక్కరు రూపా యలు 10116లు చొప్పున విరాళంగా అందజేశారు.అదేవిదంగా టీచర్స్ కాలనీకి చెందిన శ్రీనివాస్ రెడ్డి రూ.10,116లు ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయాన్ని పునరుద్ధరిస్తూ నూతనంగా నిర్మించడం ఆనందదా యకంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ వెంకటేష్ రెడ్డి, శివారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అంజన్నప్ప, లక్ష్మయ్య, బసప్ప, పలువురు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**గూడూరు, మార్చి 8 , ఆంధ్ర పత్రిక:** మహాశివరాత్రి సందర్భంగా గూడూరు పట్టణంలోని శివాలయంలో స్వామివా రికి అభిషేకాలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండి భక్తులు స్వామివారి దర్శనం కొరకు బారులు తీరారు .అలాగే త్యాగరాజ వీధిలోని సోమేశ్వరాలయంలో మహా శివునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.అనంతరం గూడూ రు రెండో పట్టణ పరిధిలోని నరసింగరావుపేటలో ఉన్న ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ్య విశ్వవిద్యా లయ కార్యాలయంలో 88వ త్రిమూర్తి శివ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు నవరత్నల అభిషేక రుద్రాక్ష శివలింగాలను ఏర్పాటు చేశారు పట్టణ ప్రజలు శివ మూర్తిని దర్శించారు. అదేవిదంగా గూడూరు రూరల్ పరిధిలోని చెన్నూరు గ్రామంలోని శ్రీ కామాక్షి సమేత సోమేశ్వర స్వామి కి శివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకం పాలాభిషేకం లింగోద్భవం పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించి, తీర్థ,ప్రసాదాలను స్వీకరించారు.

## శ్రామిక మహిళా నేతలకు ఘన సన్మానం



**గూడూరు, మార్చి 8 ,ఆంధ్ర పత్రిక:** గూడూరు పట్టణంలోని సి.ఐ.టి.యు కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రామిక మహిళ సంఘం కమిటి నాయకురాళ్ళకు ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు (అనుబంధ) జిల్లా కార్యదర్శి బి.గోపీనాథ్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకుల చేతుల మీదుగా శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ "సృష్టిలో ఎలాంటి స్వార్థం కల్మషం ఆశించకుండా సేవ చేయగలిగేది ఒక్క అమ్మ మాత్రమే" అని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిందని దీనిని ఐక్యరాజ్యసమితి గుర్తించి ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తోందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని తొలిసారిగా 1911 లో ఆస్ట్రియా జర్మనీ,డెన్మార్క్, స్విట్జర్లాండ్ దేశాలలో నిర్వహించడం జరిగిందని, 2011లో అంత ర్జాతీయ మహిళా దినోత్సవ శతాబ్ది వేడుకలు కూడా జరిగాయని పేర్కొన్నారు. సాంకేతికంగా చెప్పాలంటే ఈ ఏడాది జరిగేది 118 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం, మార్చి 8వ తేదీ మహిళలకు ప్రత్యేక రోజుగా గుర్తింపు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు బి.ప్రభావతి, కార్యదర్శి ఎం.సంపూర్ణమ్మ, కమిటీ సభ్యులు ఆర్.సుబ్బమ్మ, బి.పెంచలమ్మ, బి.పోలమ్మ, కె .పద్మమ్మ, డి.మణెమ్మ, పి. పెంచలమ్మ, మున్సిపల్ సంఘం గౌరవాధ్యక్షులు జోగి.శివకుమార్, మున్సిపల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, బి.రమేష్,ధారా కోటేశ్వరరావు, సిఐటియు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య, కార్యదర్శి యస్.సురేష్, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, పామంజి మణి, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పంపిణీ



**గూడూరు, మార్చి 8 , ఆంధ్ర పత్రిక:** రోటరీ క్లబ్ వెస్ట్ వారోత్సవాల్లో భాగంగా గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో మయూరి శ్యామ్ యాదవ్, సిద్ధారెడ్డి, హరినాథ్ రెడ్డి సహకారంతో, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆడిటర్ శ్రీ కంటి రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ వేస్ట్ వారోత్స వాల్లో నూతనంగా ప్రారంభించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయని అన్నారు. ఈ కార్యక్రమంలో, సనత్ కుమార్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బలరాం రెడ్డి, డాక్టర్ రాజా, చంద్రహాస్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగా

# మహాశివరాత్రి వేడుకలు





**తిరుమల, ఆంధ్రపత్రిక :** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉదయం 6 గంటలకు సర్వదర్శనం ప్రారంభమైంది. పెద్దసంఖ్యలో భక్తులు శ్రీ కపిలేశ్వరస్వామివారిని, శ్రీకామాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు. వేడుకగా భోగితేరు ఊరేగింపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు భోగితేరు ఊరేగింపు వేడుకగా జరిగింది. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో రథోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఆత్మ రథికుడు. శరీరమే రథం. బుద్ధి సారథి. మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మ శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. ఆ తరువాత ఉదయం 10 నుండి 11 గంటల వరకు అర్చకులు స్నపనతిరుమంజనం నిర్వహించారు. శ్రీసోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. స్వామి, అమ్మవార్లకు ఉపచారాలు నిర్వహించారు.

**నేడు శివపార్వతుల కల్యాణం :** శ్రీ కామాక్షి సమేత కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివ రాత్రి మరుసటి రోజైన శనివారం శివపార్వతుల కల్యాణమహోత్సవం జరుగనుంది. సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు ఆర్జితసేవగా ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) అప్పటి కప్పుడు రూ.250 చెల్లించి టికెట్ కొనుగోలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఓ దేవేంద్ర బాబు, ఎఇఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.



## పోణకా దేవసేనమ్మకి ఘన సన్మానం



**గూడూరు, మార్చి 8, ఆంధ్ర పత్రిక:** గూడూరు పట్టణం లోని రైల్వే స్టేషన్ లో రైల్వే స్టేషన్ అధికారుల అద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా స్వచ్ఛ ఆంధ్ర సంస్ద ఛైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మను ఆదర్శ మహిళగా గుర్తించి సమావేశంలో ఘనంగా సన్మానించారు. మెమొంటో అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర సంస్ద ఛైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ. మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఇంటికే పరిమితమయ్యే రోజులు కావని,ఇంటి పని చేస్తూనే వివిధ రంగాల్లో తమ ప్రతిభను కనపరుస్తు న్నారని తెలిపారు.మహిళా ఉద్యోగినిలు స్వతహాగానే ధైర్య వంతులని పేర్కొన్నారు.ఎలాంటి సమస్య వచ్చినా ఎదుర్కోవాలని సూచిస్తూ...ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల ద్రుష్టికి తీసుకెళ్ళి పరిష్కరిం చుకోవాలని కోరారు..అనంతరం మహిళా ఉద్యోగినిలకు దేవసేనమ్మ చేతుల మీదుగా బహుమ తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సూపరిడెంట్ వెంకటేశ్వర రావు,యూనియన్ నాయకులు నాగరాజు, గోపి,డాక్టర్ శశి కుమార్,ఆర్.పి.ఎఫ్ సీఐ నందు లాల్, వైకాపా నాయకులు గోపాల్ యాదవ్, సురేష్ రెడ్డి,ముని,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం



**గూడూరు, మార్చి 8, ఆంధ్ర పత్రిక:** గూడూరు రెండో పట్టణంలోని కోర్టు సెంటర్ వద్ద ఉన్న షేక్ నురుల్లా కూల్ డ్రింక్ షాప్‌లో 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని, దుకాణ యజమానినీ అరెస్ట్ చేశామ నిగూడూ రు ఎస్. ఈ.బి సి.ఐ రమేష్ పేర్కొ న్నారు. గూడూరు రెండో పట్టణంలోని ఎస్. ఈ. బి కార్యా లయంలో విలేఖ రుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఈ.బి ఎస్. ఐ మోసెస్, సిబ్బంది కిరణ్ సింగ్, రమేష్, ఆనంద్ బాబూ, రాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## డేగ రవి రాఘవేంద్రను కలిసిన మాజీ ఎమ్మెల్యే పాశిం



**గూడూరు, మార్చి 8, ఆంధ్ర పత్రిక:** గూడూరు పట్టణంలోని దర్గా వీధి లో ఉన్న ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగ రవి రాఘవేంద్రను ఆయన కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కలిసి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపి తోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి అని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కి యునైటెడ్ ఫోరం మద్దతు తెలిపి, పార్టీ విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం పార్టీ లోకి రావాలని ఫోరం సభ్యులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, రాష్ట్ర ఎస్టీ విభాగం సభ్యులు మాకాని వెంకటే శ్వర్లు, తిరుపతి జిల్లా ఎస్టీ అధ్యక్షులు గె్రి చెంచయ్య,రాష్ట్ర యువత ఎస్సీ అధ్యక్షులు మణి,జిల్లా యువత అధ్యక్షులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మినీ గురుకులంలో

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**గూడూరు, మార్చి 8 ,ఆంధ్ర పత్రిక:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షు లు విజయవాడ రైల్వే డివిజన్ డి.ఆర్.యు.సి.సి మెంబర్ రొటీరియన్ పిహెచ్‌ఎఫ్ డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) ఆధ్వర్యంలో గూడూరు రెండవ పట్టణంలోని మినీ గురుకులం నందు పని చేస్తున్న ఉపాధ్యా య, ఉపాధ్యాయేతర సిబ్బందికి వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. మినీ గురుకులం హెచ్ ఎం మేరీ ప్రియత మాట్లాడుతూ మహిళల పట్ల గౌరవంతో ఇటువం టి కార్యక్రమాలు నిర్వహిస్తున్న మయూరి శ్యామ్ యాదవ్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామ న్నారు. అదేవిధంగా ప్రతి నెలలో మినీ గురుకులం నందు సామూహిక జన్మదిన వేడుకలను మయూరి శ్యాం యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు జరపడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ మహిళ స్ఫూర్తి ప్రపంచానికే ఆదర్శమన్నారు.మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థునులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



**హిందూపురం, మార్చి 8 (ఆంధ్ర పత్రిక) :** లేపాక్షి మండలంలోని కోడిపల్లి గ్రామ పంచాయతీలోని నాగేపల్లి గ్రామంలో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణానికి వైస్సార్సీపీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి భూమి పూజ నిర్వహించారు. అనంతరం గుడ్డంపల్లి వేణు రెడ్డి మాట్లాడుతూ నాగేపల్లి గ్రామంలో చాలా సంవత్సరాల నుంచి రోడ్డు లేక ఇబ్బంది పడుతుండడంతో నేడు సుమారు రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డుకు భూమి పూజ చేయడం జరిగింది. ఇక్కడ ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచిన బాలయ్య అభివృద్ధి అనేది గాలికి వదిలేసి సినిమా షూటింగ్లకు పరిమితమయ్యారన్నారు. హిందూపురం ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో బాలయ్యకు గట్టిగా బుద్ధి చెప్పి హైదరాబాదుకే పరిమితం కూడా చేస్తారన్నారు. ఈ సారి సార్వత్రిక ఎన్నికలలో మహిళలకు పెద్దపీట వేస్తూ హిందూపురం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి వైఎస్ఆర్సిపి తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా దీపిక, ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను నిలబెట్టడం జరిగింది. కావున మహిళలు పెద్ద ఎత్తున ఓట్లు వేసి, వేయించి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజునాథ్, మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కొండప్ప, నాయకులు రామ్మూర్తి, ప్రసాద్, ప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి, ద్వారక నాథ్ రెడ్డి, శంకర్ రెడ్డి, శివారెడ్డి, వెంకటేష్, వెంకట రాము, ఆదినారాయణ రెడ్డి,షరీఫ్,మంజు, లక్ష్మీనారాయణ రెడ్డి, నరసిం హప్ప, ప్రభాకర్ రెడ్డి, నరసింహప్ప, అనిల్, స్కూల్ కమిటీ ఛైర్మన్ అశ్వత్త, శ్రీరామ్ రెడ్డి,నాగభూషణ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నాపై విమర్శలు చేయడం సరికాదు..

## వాస్తవాలు తెలుసుకోండి



**గూడూరు, మార్చి 8 , ఆంధ్ర పత్రిక:** గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ మేరీగ మురళీధర్ ఎన్ని రాజకీయ పార్టీలు మారి ప్రస్తుతం వైసీపీలో ఉన్నారు గుర్తు ఎరిగి ఇతరులపై విమర్శలు చేయాలని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి సునీల్ కుమార్ హితవు పలికారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సునీల్ కుమార్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. గురువారం గూడూరు పట్టణంలో వైసిపి నిర్వహించిన మైనార్టీ సదస్సు కార్యక్రమంలో గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ మేరీగ మురళీధర్ చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి సునీల్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ తన రక్తంలోనే తెలుగుదేశం పార్టీ ఉందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా ప్రజలతో తన రాజకీయ ప్రస్థానం తెలుగుదేశం పార్టీలో ప్రారంభమైందని తెలిపారు. అనుకోని కొన్ని సంఘటన కారణంగా తాను వైసీపీలోకి రావడం జరిగిందని అయితే వైసీపీలో దళితులకు ప్రాధాన్యత లేదని గుర్తించి తాను తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని పేర్కొన్నారు. మీ పార్టీ అధినాయకుడు కూడా కాంగ్రెస్ పార్టీలో ఎదిగినవాడు అని తెలుసుకొని మాట్లా డాలని మురళీధరకు తెలియజేస్తున్నామని అన్నారు. గత ఏడు సంవత్సరాలుగా తాను తెలుగుదేశం పార్టీలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పనిచేస్తున్నానని తనపై అనవసర వ్యాఖ్యలు చేయవద్దని మురళీధరకు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ విమర్శలను తిప్పి కొట్టండి

**- టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్**



**గూడూరు, మార్చి 8, ఆంధ్ర పత్రిక:** వైసిపి నాయకులు మనపై చేస్తున్న విమర్శలకు దీటుగా తెలుగు దేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ సూచించారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులతో సునీల్ కుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎలా పనిచేయాలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులకు సముచిత స్థానం తప్పకుండా కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ మన జనసేన పార్టీలు సమన్వయంతో పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో తన పర్యటన వివరాలు జనసేన పార్టీ శ్రేణులకు తెలియజేస్తా నని తెలిపారు. జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ బూతు స్థాయిలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ శ్రేణులు ఉమ్మడిగా పని చేయాలన్నారు. సునీల్ కుమార్ విజయానికి ప్రతి ఒక్కరూ పనిచేయాలని జనసేన పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శివనామస్మరణలో మారుమోగిన
# ఆలయాలు



**హిందూపురం,మార్చి 8 (ఆంధ్ర పత్రిక):** మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగి పోయాయి. ఉదయం నుంచి శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఆయా ప్రాంతాల్లోని శివాలయాల్లో పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా పంచామృత రుద్రాభిషేకం, మహా మంగళహారతి, గంగపూజ వంటి కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముఖ్యంగా బసవనపల్లి ఆలయాన్ని ఎంతో సుందరంగా ముస్తాబు చేశారు. భారీ ఎత్తున శివుని విగ్రహానికి పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అదేవిదంగా కోట ప్రాంతంలో ఉన్న శివాలయంలో కూడా శివరాత్రి వేడుకలు నిర్వహించారు. పరిగి భీరలింగేశ్వర దేవా లయం, ఉటకూరు, సంఘమేశ్వర స్వామి దేవాలయం, వివిధ ప్రాంతాల్లో ఉన్న శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. భక్తులు ఆలయాల్లో వెలసిన శ్రీ శివలింగేశ్వరస్వామిని దర్శించుకుని హరహర మహాదేవ శివశివ శంభో శంఖం.. ఓం నమః శివాయా అంటూ స్మరణలు చేసుకుంటూ బిళ్వపత్రి ఆకులు,పూలు, పండ్లు,దూపదీప నైవేద్యాలు సమ ర్పించి మొ క్కులు తీర్చుకున్నారు. భక్తుల శివనామస్మరణలతో ఆలయాలు భక్తులతో మారు మ్రోగాయి. శివాల యాల్లో శివపార్వతుల దేవతా ఉత్స విగ్రహాలకు (అర్ధనారీశ్వరులకు) కళ్యాణోత్సవం నిర్వహించా రు. అదేవిదంగా సాంస్కృతిక,అధ్యాత్మిక భజన కార్య క్రమాలతోపాటు శివపార్వతుల వేషదారణలతో నృత్యగా నాలు,పాటలు పాడారు. భక్తులు భక్తి శ్రద్దలతో ఉపవాసాలతో శివాలయాలకు వెళ్లి వివిధ రూపాల్లో వెలసిన శివలింగాలను దర్శించుకుని జాగారణ చేసి శివ నామస్మరణలు చేసుకుంటూ భక్తిని చాటు కున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.

## వైభవంగా శ్రీ బృహదీశ్వరాలయ కుంభాభిషేకం



**తిరుమల, మార్చి 8,ఆంధ్రపత్రిక :** శ్రీ వేంకటేశ్వ ర వేద విశ్వవిద్యాలయం ఆవరణంలో గల ధ్యానా రామంలోని శ్రీ బృహదీశ్వర స్వామి ఆలయ కలశస్థాపన, కుంభాభిషేకం శుక్రవారం వైభవం గా జరిగింది. శ్రీవాణి ట్రస్టు నిధులతో టీటీడీ ఈ ఆలయాన్ని నిర్మించింది. కుంభాభిషేక కార్యక్రమంలో భాగంగా మొదటగా దైవానుజ్ఞ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యారా ధన చేపట్టారు. ఆ తర్వాత రుత్విక్ వరణం, మృత్సం గ్రహణం, అంకురార్పణం, వాస్తు హోమం, పర్యజ్ఞీకరణ, శిఖరానికి క్షీరాధివాసం, జలాధివాసం, ధాన్యాధివాసం, శయ్యాధివాసం, నవరత్న, ధాతున్యాసాలు చేపట్టారు. శిఖరస్థాపనలో భాగంగా మూర్తి హోమం, మూలమంత్ర హోమాలు, కళాహోమాలు, శాంతి హోమాలు నిర్వహించారు. ఆ తర్వాత మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం సంప్రోక్షణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, జెఇఓ వీరబ్రహ్మం, వేద విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, సీఏఓ శేష శైలేంద్ర, వేద వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రాధాగోవింద త్రిపాఠి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సురుటుపల్లి శ్రీ పళ్లికొండేశ్వర స్వామివారికి
## టీటీడీ తరపున పట్టువస్త్రాల సమర్పణ



**తిరుమల,మార్చి 8, ఆంధ్రపత్రిక :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవక్షేత్రమైన సురుటుప ల్లిలోని శ్రీ పళ్లికొండేశ్వర స్వామివారికి టీటీడీ తరపున శుక్రవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీవారి ఆలయ పారుపత్తేదార్ శ్రీ ఉమామహేశ్వర్ రెడ్డి, వేదపారాయణదారులు పట్టువస్త్రాలను ఊరేగిం పుగా ఆలయం వద్దకు తీసుకెళ్లారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ ఆలయానికి టీటీడీ తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, ఆలయ పాలకమండలి ఛైర్మన్ బాలాజిరెడ్డి, ఇఓ శరవణ, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు



**డోన్, మార్చి 8, ఆంధ్ర పత్రిక:** మహాశివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం అత్యంత భక్తి శ్రద్దలతో డోన్ లో జరుపుకున్నారు. పట్టణ సమీపంలో వెలసిన కొత్త బుగ్గ రామలింగేశ్వర స్వామి, పాత బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయాలతో పాటు నెహ్రూ నగర్‌లోని మునీశ్వర స్వామి దేవాలయం, పాత బస్టాండు సమీపంలోని ముక్తేశ్వర ఆలయాలు భక్తులతో కిటకిటలాడి పోయాయి. ఉదయం నుంచి ఆయా దేవాలయాల్లో శివలింగాలకు అభిషేకాలు నిర్వహించారు. కొత్త బుగ్గలో కమిటీ అధ్యక్షులు కొత్రిక హరికిషన్, పాత బుగ్గలో బైసాని రాజు ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. శివపంచాక్షరి నామస్మరణతో దేవాలయాలు మారు మ్రోగిపోయాయి. అదేవిధంగా మాలిక్ బాబా దేవస్థానంలో కూడా పూజలను నిర్వహించారు. కొత్త బుగ్గలో దాతల సహకారంతో భక్తులకు అల్పాహారా న్ని అందించారు. మూడు రోజులపాటు శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈనెల 8వ తేదీ ఆదివారం బుగ్గ రామలింగేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి భక్తులు విశేషంగా తరలిరావాలని కోరారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో తాగునీటి, పారిశుద్ధ్య పనులను చేపట్టారు.

## ఘనంగా ఎల్.జి. బాలకృష్ణన్ శత జయంతి ఉత్సవం



**హిందూపురం, మార్చి 8 (ఆంధ్ర పత్రిక) :** ఒకప్పుడు ఎడారి ప్రాంతంగా ఉన్నటువంటి హిందూపురం ప్రాంతా న్ని అభివృద్ధి పథంలో నడిపించిన స్వర్గీయ బాల కృష్ణన్ శత జయంతి ఉత్సవాన్ని శుక్రవారం పట్టణంలోని బాల కృష్ణన్ సర్కిల్ నందు ఆయన విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నిర్వహించారు. ఆయనతో పాటు ఒకప్పు డు సూపర్ స్పిన్నింగ్ మిల్స్ సివిల్ ఇంజనీర్ గా పని చేసిన రంగారావు మాట్లాడు తూ ఆయన గొప్పతనం గురించి వివరిస్తూ కళ్ళకు కనిపించని దేవుడు అంటూ ఎవరైనా ఉన్నారు అంటే అది ఎల్ జి బాలకృష్ణన్ అని సగర్వంగా చెప్పగలమన్నారు.ఎన్నో వేల కుటుంబాలకు ఉపాధి కల్పించడమే కాకుండా పని చేస్తున్నటువంటి వారి పిల్లల చదువులకు కూడా ఎన్నో కోట్లు ఖర్చు పెట్టి వారి బంగారు భవిష్యత్తు కు మంచి బాటలు వేశారని కొనియాడారు. అలాగే ఆయన హిందూపురం ప్రాంతంలో చేసిన అభివృద్ధి గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఆర్ జి సంస్థల ప్రతినిధి భాస్కరన్‌తో పాటు యూనియన్ ప్రతినిధులు, ఎల్ ఆర్ జి కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి, హెడ్మాస్టర్ ప్రసాద్ రెడ్డి, ఎ ఓ సంజీవ రెడ్డి, స్పిన్నింగ్ మిల్స్,విద్యా సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో
# అద్భుతంగా రాణిస్తున్నారు

**- టీటీడీ చైర్మెన్ భూమన**



**తిరుపతి,మార్చి 8, ఆంధ్రపత్రిక :** మహిళలు అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తూ దేశం అభివృద్ధి వైపుకు తీసుకెల్లడంలో మంచి ప్రతిభ కనబరుస్తున్నారని టీటీడీ చైర్మెన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుపతి శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ, ఉప్పరపల్లెకు వెల్లె రహదారి కార్నర్లో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రంగాల్లో రాణిస్తున్న ఎనిమిది మహిళా విగ్రహాలని, ఫ్రీ లెఫ్ట్ ను టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ భారతి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ మహిళలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి అవకాశాలు కల్పించడం ద్వారా అన్ని రంగాల్లో ముందుంటారని, మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అనేక పథకాల ద్వారా మహిళలకు అన్ని విధాల అండగా నిలిచారని భూమన తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న 8 మహిళామణుల విగ్రహాలని ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. 80 లక్షల వ్యయంతో మహిళా విగ్రహాలను, ఫ్రీ లెఫ్ట్ పనులను చేపట్టడం జరిగిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి షాలువలు తెప్పించి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్, వీసి భారతి, రిజిస్ట్రార్ రజని, వైసిపి నాయకురాలు గీతా యాదవ్‌కు షాలువలు కప్పి గౌర వించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ మహేష్, నాయకులు డిష్ చంద్ర, తిమ్మారెడ్డి, మబ్బు నాధముని రెడ్డి, పడమటి కుమార్, మాకం చంద్ర, రెడ్డిరాణి, అమరనాథ్ రెడ్డి, అమోస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖాదీ ఆత్మనిర్భర్ భారత్‌కు చిహ్నంగా మారింది





**హిందూపురం, మార్చి 8 (ఆంధ్ర పత్రిక) :** ఖాదీ ఆత్మనిర్భర్ భారత్"కు చిహ్నంగా మారిందని కెవిఐసి చైర్మన్ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎంజీఎం హై స్కూల్ గ్రౌండ్ నందు మోడీ సర్కార్ కి గ్రాంట్ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సెక్టార్, గ్రామీణ ప్రాంతాలలో సాంప్రదాయ పరిశ్రమలను కాపాడటం, గిరిజనులు, కొండ ప్రాంతాలు, ముఖ్యంగా ఎస్సి, ఎస్టీ మహిళలతో సహా పేద, చేతివృత్తుల వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఖాదీ కళాకారుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం దృఢమైన అంకితభావంతో వికసిత భారత్ అభియాన్ తో జతచేయుట ద్వారా మెరుగైన జీవనోపాధి, ఉపాధితో ఈ కళాకారులు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ ఈ లక్ష్యాలను సాధించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. 2022-23 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఖాదీ సంస్థలు రూ.47.58 కోట్ల ఉత్పత్తి రూ. 62.28 కోట్లు అమ్మకాలతో 7942 మంది కళాకారులకు ఉపాధి కల్పించడం ద్వారా అభివృద్ధి సాధించడం జరిగిందని తెలిపారు. పిఎంఈజిపి కింద 4015 మంది లబ్ధిదారులకు రూ.145.04 కోట్ల మార్జిన్ మనీ పంపిణీ జరిగిందని తద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదే శ్‌లో 32,120 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. గ్రామ ఉద్యోగ వికాస్ యోజన కిందతేనెటీగలతో కూడిన 400 తేనెటీగ పెట్టెలు, 200 ఎలక్ట్రిక్ కుండల తయారీ చక్రాలు, 20 పేపర్ ప్లేట్ బౌల్ మేకింగ్ టూల్ కిట్‌లు, 40 ఎలక్ట్రికల్ టూల్ కిట్‌లు, 40 ప్లంబర్ టూల్ కిట్‌లు, 100 చింతపండు ప్రాసెసింగ్ టూల్ కిట్‌లు, గ్రామోద్యోగ్ వికాస్ యోజన చేతివృత్తుల వారికి పంపిణీ చేయుట జరిగింది.

**ప్రతి ఒక్కరు ఖాదీ ధరించాలి:** హిందూపురం రైల్వే స్టేషన్ కమ్యూనిటీ హాల్ నందు వివిధ స్టాల్స్ ను చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తితో మనం స్వాతంత్ర్యం సాధించుకొని 76 సంవత్సరాలు గడిచిన అనంతరం కూడా మన ఖాదీ ప్రపంచాన్ని ఉత్తేజ పరుస్తూనే ఉన్నది. హిందూపు రం పట్టణ ప్రజలు ఈ స్టాల్స్ ను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ డిప్యూటీ సీఈవో ఎల్ మదన్ కుమార్ రెడ్డి, బాంబే జోన్ నల్ల ముత్తు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ,దళితుల హత్యకాండలపై కాపాడుతుంది



**ఎమ్మిగనూరు, మార్చి8 (ఆంధ్ర పత్రిక):** జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మైనారిటీ. దళితులపై జరుగుతున్న హత్య కాండలను కాపాడు కొనేందుకు ముందుకు కదిలినటువంటి సమతా సైనిక్ దళ్. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నడుముబిగించిందని సమతా సైనిక్ దళ్ రాయలసీమ కన్వీనర్ సీ. రంగయ్య పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు అంబేడ్కర్ భవన్ నందు ప్రజా సంఘాల మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి. సమతా సైనిక్ దళ్ రాయసీమ కన్వీనర్ సి. రంగయ్య ఆధ్వర్యంలో రౌండు టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సురేంద్ర బాబు. ఫరూక్ షుబ్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయసీమ కన్వీనర్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేయక ముందు ప్రభుత్వాన్ని ఏర్పాటు ప్రదాన పాత్ర పోషించిన సమతా సైనిక్ దళ్ సత్తా ఏమిటో తెలుసన్నారు. కోడి కత్తి శీను ను ఎలాగ కాపాడుకొన్నాం అదే తీరులో ఎమ్మెల్సీ అనంత బాబు కేసులో ఖచ్చితంగా పోరాడుతామన్నారు. నాయకులు చేసినటువంటి కార్యచరణ ప్రకారం ముందుకు పోతామన్నారు. మా డిమాండ్లను అంగీకరించి ఎన్నికలలోపు ఖచ్చితంగా బర్తరఫ్ చేయగలి గితే ఉపసంహరించుకొంటాం లేదంటే దళితులపై జరుతున్న వాటిపై ఉధృతం పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన సమతా సైనిక దళ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సురేంద్ర బాబు. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూక్ శుబ్లీ మాట్లాడుతూ దేశంలోనే సంచలనం రేపిన దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్యకేసును సిబిఐకి అప్పగించాలన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబును పదవి తొలగించాల ని డిమాండ్ చేశారు. జగన్ పొద్దున్న లేచినప్పటి నుంచి నా యస్‌సిలు నా యస్‌టిలు నా బిసి లు అని చెప్పుకుంటూ దళిత జాతిపై హత్యలకు హత్యాచారాలకు మానభంగాలకు ఆత్మహత్యలకు ఉసిగోలుపుతూ ఉన్నది ముమ్మాటికీ జగన్ అని దానికి నిదర్శనం సుబ్రహ్మణ్యం హత్య డోర్ డెలివరీ అని దుయ్యబట్టారు. ఈ ఐదు సంవత్సరాలలో వందల సంఖ్య లో దళితులు దాడులకు గురయ్యారు తెలిపారు. ఈకార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు మల్లేష్ నల్లన్న బలరాం తుకారాం చిన్న రంగన్న నరసప్ప రమేష్ మల్లి మరియు దళిత బహుజన సంఘాలు పాల్గొన్నారు.

## బిసిల పట్ల నిబద్ధత బిసి డిక్లరేషన్



**ఎమ్మిగనూరు, మార్చి 8 (ఆంధ్ర పత్రిక):** ప్రత్యేకంగా కేటాయించిన బడ్జెట్ బిసిలకు చెందే విధంగా ప్రతి ఒక్క రూపాయి కూడా అందే విధంగా నిర్ణయాన్ని తీసు కొన్నా బిసిల పట్ల నిబద్ధత కలిగిన టిడిపి. జనసేన పార్టీలు బిసి డిక్లరేషన్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సోమప్ప సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి సమక్షంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు. నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడు తూ 50 సంవత్సరాలకు బిసిలకు రూ 4000 పింఛన్. చందన్న భీమా. రామన్న రోజుల్లో రూ 10 లక్షలు రూపాయలు. బిసిలకు పెళ్లి కానుక లక్ష రూపాయల ప్రకటించడం జరిగింది అన్నారు. బిసి గురుకుల పాఠశాలంటిని జూనియర్ కళాశాల మారునున్నాయన్నారు. పిజి విద్యార్థులకు ఫీజు రీయాంబస్ మొంట్ అందించే విధంగా కార్యక్రమాన్ని బిసి డిక్లరేషన్ ఇటీవల మంగళగిరిలో తెలుగుదే శం పార్టీ, జనసేన పార్టీ అధినేతలు నారా చంద్రబాబు నాయుడు. పవన్ కళ్యాణ్ జహెు కార్యక్రమంలో ప్రకటించడం జరిగింది. ప్రత్యేకంగా కుల గణన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ 10 వేల కోట్ల రూపాయలతో బిసిల ఆర్థిక స్థితి పెంపొందించేందుకు బిసి డిక్లరేషన్‌లో వుందన్నారు. ఈ నిర్ణయాన్ని తీసుకొచ్చిన నారా చంద్రబాబుకు నారా లోకేష్.కు పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. బిసిలను వైసిపి అధికారం లోవున్న ఐదేళ్ల పాలనలో ఎన్ని దురగాదాలు. అన్యాయాలు. హత్య చారాలు జరుగుతున్నటువంటి పరిస్థితిలో బిసిలకు ఈ రోజుల్లో నిబద్ధత కలిగించే విధంగా బిసిల కోసమే ప్రత్యేకంగా తీసుకొస్తామని చెప్పడం జరిగింది. బిసి డిక్లరేషన్ పిజీ బిసిలందరికి న్యాయం కలిగించే అన్ని రకాలుగా రానున్న రోజుల్లో సైకిల్ కు ఓటు వేస్తే ఎటువంటి కార్యచరణ చేస్తామన్నారు. బిసిలు ఐక్యతగా బిసి సోదరులందరు బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు గుర్తుకు వచ్చేది తెలుగు దేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి సందర్భంగా రామలింగేశ్వర స్వామినీ
## దర్శించుకున్న బీవీ జయనాగేశ్వర రెడ్డి



**నందవరం, మార్చి 8(ఆంధ్ర పత్రిక):** నందవ రం మండలం గురజాల గ్రామంలో వెలిసిన ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం రామలింగేశ్వర స్వామి దేవాలయం ను టిడిపి మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి శుక్రవారం ఉదయం 5 గంటలకు మహాశివరాత్రి సందర్భంగా సంద ర్శించి స్వామి వారిని దర్శించుకు న్నారు. బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గ్రామంలోని ప్రజలు సుబిక్షంగా ఉండేలా దీవించాలని రామలింగేశ్వర స్వామినీ ప్రార్థిస్తూ స్వామి వారికి ప్రత్యేక పూజ, పాల, పల తదితర ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో టీడీపీ నాయకులు గురురాజ్ దేశయ్, నాగరాజు గౌడ్, ఖాసీం వలి,ఈరన్న గౌడ్, చిన్న రాముడు, నారాయణరెడ్డి, సత్య రెడ్డి,రామన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నందవరం గ్రామంలో గ్రామ ప్రజలు గ్రామం లోని దేవాలయా లలో శివనామ స్మరణతో భజన, ప్రార్ధన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 9 నుండి ఉదయం 6 గంటల వరకు ప్రజలు శివనామస్మరణతో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

### ప్రభుత్వ ఆస్పత్రిలో
## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ఎమ్మిగనూరు, మార్చి 08 (ఆంధ్ర పత్రిక):** పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుక్రవారం మహిళ అభ్యుదయ సమైక్య సొసైటీ సొసైటీ అధ్యక్షులు ధనలక్ష్మి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాంగణం లో రక్త శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఏరియా హాస్పిటల్ సూపర్ డెంట్ డాక్టర్ మైత్రి, డాక్టర్ బాలాజీ, డాక్టర్ శ్రీ చరణ్ హాజరయ్యారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు అడ్వకేట్ ధనలక్ష్మి మాట్లాడుతూ రక్త దానం చేయడం వల్ల వివిధ రకాల రోగులకు ప్రాణదాతలుగా మిగిలిపోతారన్నారు. అన్నిదానాలు మిన్నా రక్త దానం గొప్పది అన్నారు. రక్త దానం చేయడం వల్ల ఎందరో ప్రాణాలు కాపాడిన వారుగా అవుతారన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకుని దాదాపుగా 30 మంది యువకులు రక్తదాన శిబిరానికి విచ్చేసి రక్తదానం చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ భీమేష్ , భరత్, భాస్కర్, రఘు, శేఖర్, కళ్యాణ్, సురేష్, నాగార్జున రెడ్డి, వినయ్, భార్గవ్, మన్సూర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### బహుజన్ సమాజ్ పార్టీ
## నూతన కార్యాలయం ప్రారంభం



**హిందూపురం, మార్చి 8 (ఆంధ్ర పత్రిక):** బహుజన్ సమాజ్ పార్టీ నూతన కార్యాలయాన్ని మడకశిర పట్టణంలోని హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి నాగరాజు, మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి హిందీవార్లు కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలను, మైనార్టీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి బీసీలకు న్యాయం చేస్తాను అంటూ చెబుతున్నాడు కదా మరి ముఖ్యమంత్రి పదవి బీసీలకు ఎందుకు ఇవ్వలేకపోతున్నాడని, ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవడానికి మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు.అనంతరం మడకశిర పట్టణంలోని మసీద్ నందు ప్రచారం నిర్వహించారు.

# మహిళా సాధికారతకు
# మరో పథకం "కలలకురెక్కలు"

**- టీడీపీ మాడుగుల ఇంచార్జి పీవీజీ కుమార్**



**కె.కోటపాడు,మార్చి08(ఆంధ్రపత్రిక):**మహిళా సాధికారత దిశగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరో కీలక ముందడుగు వేశారని టీడీపీ మాడుగుల నియోజకవర్గం ఇంచార్జి పీవీజీ కుమార్ అన్నారు.శుక్రవారం అయన ఇక్కడ మాట్లాడారు."కలలకు రెక్కలు"అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని మహిళల కోసం తీసుకొచ్చారని చెప్పారు. ఏపీలో ప్రతీ ఆడబిడ్డ విద్యకు సంబంధించి ఆర్థిక సమస్యలతో ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో ఈ నూతన పథకాన్ని తీసుకుని వచ్చారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు వృత్తి పరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని చెప్పారు.ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. రాష్ట్రంలోని అడబిడ్డలు తమ కలల సాకారంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా రాజీ పడకుండా వారి లక్ష్యాలను చేరుకునే దిశగా ఈ పథకం అడుగులు వేయిస్తుందని అయన వివరించారు. ఈ పథకం కింద నమోదు చేసుకున్న మహిళలు తీసుకునే బ్యాంక్ లోన్‌కు తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత (హామీ) వహిస్తుందన్నారు. ఈ పథకం కింద కోర్సుల కోసం మహిళలు తీసుకునే మొత్తం రుణానికి సంబంధించిన వడ్డీని కూడా టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వమే చెల్లించనుందన్నారు.ఈ పథకం ద్వారా తెలుగింటి ఏ ఆడబిడ్డ కూడా నిధుల కొరత కారణంగా తమ కలలతో రాజీ పడాల్సిన అవసరం లేదని కుమార్ అన్నారు. ఈ పథకం కింద అర్హత ఉన్న మహిళలందరూ దేశంలో ఎక్కడైనా తమకు నచ్చిన ప్రొఫెషనల్ కోర్సులను అభ్యసించవచ్చన్నారు. ఈ లోన్‌ను ఎంచుకున్న విద్యార్థికి టీడీపీ-జేఎస్పీ ప్రభుత్వం రుణ హామీదారుగా నిలుస్తుందన్నారు. కోర్సును అభ్యసించే వరకు వడ్డీని పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. మహిళలు వెబ్సైట్ Kalalakurekkalu.comలో రిజిస్టర్ చేసుకోవచ్చని. రిజిస్టర్ చేసుకున్నవారు సర్టిఫికేట్ పొందవచ్చని చెప్పారు. ఈ ఏడాది జూన్‌లో టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రిజిస్టర్ చేసుకున్న మహిళలు తమ సమీపంలోని నోటిఫైడ్ బ్యాంక్‌కు వెళ్లి తరువాత ప్రక్రియని పూర్తి చేసుకో వచ్చన్నారు.రిజిస్టేషన్ లింక్ పొందడానికి 9261292612 ఫోన్ నెంబర్‌కు మిస్ కాల్ ఇవ్వవచ్చని పీవీజీ కుమార్ అన్నారు.ఆయనతోపాటు జడ్పీటీసీ మాజీ సభ్యుడు కశిరెడ్డి అప్పల నాయుడు, క్లస్టర్ ఇన్చార్జిలు కన్నూరు సూర్యనారాయణ, లెక్కల మల్లేశ్వరరావు, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు సబ్బవరపు రామునాయుడు, సీనియర్ నాయకులు బత్తి వెంకటరమణ, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇన్చార్జి జురెడ్డి రాము, రైవాడ రిజర్వాయర్ మాజీ చైర్మన్ లెక్కల అవతారమూర్తి, యూనిట్ ఇన్చార్జి రాళ్ళపల్లి శ్రీ రామ్మూర్తి, అక్కన్నపాత్రుడు, నాయకులు రొంగలి అప్పలనాయుడు,రాష్ట్ర ఐ-టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పైల నారాయణామూర్తి, పల్ల రాజుబాబు, రావాడ రమణ, రామునాయుడు, నియోజకవర్గం తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి లెక్కల శ్రీధర్, ముత్యాపాత్రుడు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కనుపూరులో మల్లికార్జునుడికి బత్తుల పూజలు



**కోరుకొండ, మార్చి 8 (ఆంధ్రపత్రిక):** రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, కణుపూరు గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత పంచలింగమల్లిఖార్జున స్వామి వారి ఆలయం మహాశివరాత్రి ఉత్సవం సందర్భంగా జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ "బత్తుల వెంకటలక్ష్మి" శుక్రవారం దర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీతో కొద్దిసేపు ఆమె మాట్లాడారు. మండల పార్టీ కో కన్వీనర్ ముక్క రాంబాబు, దేవన దుర్గాప్రసాద్, గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు అమె వెంట ఉన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆమె ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బత్తుల వెంకటలక్ష్మి నియోజకవ ర్గంలో పలు ఆలయాలను దర్శించి పూజలు నిర్వహించారు.

### ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో
## అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



**కొత్తవలస,మార్చి 8 (ఆంధ్రపత్రిక):**కొత్తవలసఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాల యంలో ఘణంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమం జరిగింది, ఈ సంధర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఉన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు.ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలనీ సమాజంలో గౌరవంగా బ్రతకాలి అన్నారు. మహిళా సాధికారత కోసం మన సీఎం జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నార న్నారు.అనంతరం మహిళలు అందరు కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయ్ కుమార్ గారు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, జీసిసి చైర్మన్ స్వాతి రాణి, ఎఎంసి చైర్మన్ ముకల కస్తూరి, జెడ్పీటీసీ లునెక్కల శ్రీదేవి, తూర్పాటి వరలక్ష్మి, ఎంపిపి నీలం శెట్టి గోపమ్మ, వైస్ ఎంపీపీ ఆవాల శ్యామల మండల మహిళా అద్యక్షురాలు దేగెల సాయి లక్ష్మి, కర్రి యశోధ మహిళా సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశ్వర స్వామి వారికీ ప్రత్యేక
# పూజలు

**పూజలు చేసిన చైర్మన్ కొవ్వలి నాయుడు**



**నరసాపురం/మొగల్తూరు, మార్చి 8 (ఆంధ్రపత్రిక):**మహాశివరాత్రి సందర్భంగా నర్సాపురం మండలం లక్ష్మనేశ్వరం గ్రామంలో వేంచేసి ఉన్న దుర్గా మల్లేశ్వర స్వామి వారిని శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడుని ఆలయ మర్యాదలతో కమిటీ సభ్యులు ఘనంగా ఆహ్వానించారు. కొవ్వలి నాయుడు స్వామి వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు మరియు కొవ్వలి ఫాలోవర్స్ పాల్గొన్నారు.

## ప్రసాద్ రాజుపై ప్రత్యర్థి ఎవరైనా భారీ మెజార్టీతో గెలుపొందడం కాయం

**వైకాపా యువ నాయకుడు ఎంపీటీసీ పాండు**



**నరసాపురం /మొగల్తూరు,మార్చి 8 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గం లో వచ్చే నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో వైకాపా అభ్యర్థిగా ప్రస్తుత శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజుపై ఎన్నికలలో ప్రత్యర్థి ఎవరైనాప్పటికీ మా ప్రియతమ నాయకుడు ముదునూరి ప్రసాద్ రాజు ఘనవిజయంతో గెలుపొందడం ఖాయమని మొగల్తూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, జగన్నాధపురం కోమటితిప్ప ఎంపీటీసీ మంతెన సూర్యనారాయణ రాజు (పాండు) అభిప్రా యం వ్యక్తం చేశారు. శుక్రవారం మొగల్తూరు మండలం జగన్నాధపురం గ్రామంలో ఆయన మా "ఆంధ్రపత్రిక ప్రతినిధి"తో మాట్లాడారు. నరసాపురం నియోజకవర్గంలో ప్రజలకు కావలసిన అభివృద్ధి పనులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన హయంలో సహకారంతో చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ముదునూరి ప్రసాద్ రాజు నరసాపురం నియోజకవర్గంలో శాశ్వతముగా ప్రజలకు కావలసిన అభివృద్ధి పనులు శరవేగంగా నెరవేర్చి పనిచేసిన "విజన్"గల నాయకుడని పాండు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో వైయస్సార్ కడప జిల్లాలో గల పులివెందుల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంత మెజార్టీతో గెలుపొందుతున్నారో అదే తరహాలో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నియోజక వర్గంలో మా ప్రియతమ యువ నాయకుడు, నియోజకవర్గ అభివృద్ధి పనుల నేత, ప్రస్తుత శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు తమ ప్రత్యర్థి ఎవరు పోటీలో ఉన్నప్పటికీ వారిపై పులివెందుల ప్రజల మెజార్టీతో సమానంగా నరసాపు రం నియోజ కవర్గంలో ప్రజలు తీర్పు ఇవ్వనున్నారని ఆయన అభిప్రాయం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శాసన సభ్యుడిగా ముదునూరి ప్రసాద్ రాజు తమ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జగన్మోహన్ రెడ్డి వెంట కుటుంబ సభ్యుడిగా మెలిగి పదవిని త్యాగం చేసిన ప్రసాదరాజును నరసాపురం నియోజకవర్గం ప్రజలు నేటికీ మర్చిపోలేదని ఆయన తెలిపారు. ఆంధ్రాలో పులివెందుల, నరసాపురం నియోజకవర్గాలు భారీ మెజార్టీతో వైయస్సార్ పార్టీ అభ్యర్థులకు ఈసారి మెజార్టీ ఫలితం ఉంటుందని ఆయన జోష్యం చెప్పారు. రాష్ట్రంలో మరల సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన అధికారంలోనికి రావడం ఖాయమని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు



**అయినవిల్లి.మార్చి 8 (ఆంధ్రపత్రిక):**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని హరహర మహాదేవ శంభో అంటూ శివనామ స్మరణతో శైవ క్షేత్రాలు మారుమ్రోగాయి. పి.గన్నవరం నియయజకవర్గం అయినవిల్లి మడలం ముక్తేశ్వరంలో వేంచేసి యున్న క్షణ ముక్తేశ్వర స్వామి వారి ఆలయం లో పోటెత్తిన భక్తులు అలాగే మండలంలోని పొతుకుర్రు, గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ అన్నపూర్ణ సమేతీ భీమేశ్వరస్వామి అలయన్ని భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .వేకువ జామునుండే భక్తులు క్షణ ముక్తేశ్వర స్వామి వారి అలయం చెంతనే వున్న గోదావరిలో పుణ్య స్నానం ఆచరించి స్వామివారిని దర్శించుకొన్నారు ఆలయ ప్రధాన అర్చక స్వాములు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వ హించారు. అలాగే స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాలను పలువురు అందజేశారు. ఆలయాలు వద్ద శ్రీఘకొలాపు కృష్ణ మూర్తి సత్రం,పల్లస్వామి సత్రం, విశ్వబ్రాహ్మణ సేవా సంఘం వారు అద్వర్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు బారి అన్నసమారాధన ఎర్పాటు చేసారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి
# టీడీపీ వితరణ



**చింతూరు,మార్చి 8 (ఆంధ్రపత్రిక):**చింతూరు మండలం,కుమ్మూరు గ్రామంలో అనిగి ప్రసాద్ పూరి గుడిసె అగ్ని ప్రమాదంలో దగ్ధం అవ్వడంతో వారి కుటుంబానికి చింతూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బియ్యం, నూనె ఉల్లిపాయలు, టమాటాలు బంగాళదుంపలు దుప్పట్లు కంచాలు వితరణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, శీలం తమ్మయ్య, చిన్న ముత్తయ్య, రవ్వ సునీత యూత్ నాయకులు కుంజా బాలక్రిష్ణ, పిసం దులయ్య, శ్యామల వినోద్ కుమార్,అనిగి చంద్రయ్య, హరిబాబు మండల సీనియర్ నాయకులు అకోజు సుకాచారి, పసుపులేటి సల్మాన్ రాజ్, పొదిలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శివ నామ స్మరణతో మార్మోగిన పంచారామం



**సామర్లకోట, ఫిబ్రవరి 8 (ఆంధ్రపత్రిక):**హరహర మహాదేవ శంభో శంకర అనే ఓం... కార నామంతో పంచారామా క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయం మార్మోగింది.మహా శివరాత్రి పర్వదినం కావడంతో శుక్రవారం లక్ష సంఖ్యలో భక్తులు తరలి రాగా ఆలయ పరిసరాలు శివనామ స్మరణతో ఎంతో సందడిగా మారాయి. మహా శివరాత్రి సందర్భంగా తెల్లవారు జాము ఒంటి గంటకు భీమేశ్వరునికి పిఠాపురం మహారాజా వారి గోత్ర నామాలతో శాస్త్రోక్తంగా తొలి అభిషేక పూజలను నిర్వహించారు. అప్పటికే క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు ఒక్కసారిగా భక్తి పారవశ్యంతో శివుని ధర్మించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పుష్కరిణిలోనూ, ఆలయ ముఖద్వారమైన ఆర్చి వద్ద గల పవిత్ర గోదావరి కాలువలో, దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన జల్లు స్నానఘట్టం వద్ద భక్తులు అధిక సంఖ్యలో పవిత్ర స్నానాలాచరించారు. ఇదిలా ఉండగా గతంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము ఒంటి గంట నుంచే ధర్శనానికి భక్తులు ఎగబడుతూ రాగా గత రెండేళ్లుగా ఉదయం 6 గంటల తర్వాత భక్తుల తాకిడి ప్రారంభమైంది. ఉదయం 11 గంటల వరకు భక్తులు రాక భారీగా జరిగింది. తదుపరి క్రమంగా శివుని దర్శనాలను భక్తులు చేసుకుని తరించారు. దానితో ఆలయ ప్రాంగణాలు, క్యూలైన్లు భక్తులతో కితకిటలాడాయి. ఆలయానికి చేరుకునేందుకు శాశ్వత వంతెనతో పాటు ఇనుప కాలిబాట వంతెనను ఏర్పాటు చేయగా రెండువంతెనలను, మాండవ్య నారాయణ స్వామి ఆలయం వద్ద గల వంతెనను రాక పోకలకు భక్తులు ఉపయోగించుకున్నారు. **ప్రముఖుల దర్శనం :** మహా శివరాత్రి పర్వదినం కావడంతో భీమేశ్వరాయాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి శివుని దర్శించుకున్నారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పతో పాటు పెద్దాపురం వైసీపీ ఇంచార్జి దవులూరి దొరబాబు, రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు, పెద్దాపురం ఆర్డీవో జె సీతా రామారావు, పలువురు జడ్జిలు ఇతర ప్రముఖులు ఆలయంలో ప్రత్యేక పూజలను చేపట్టి తరించారు. ఈ సందర్భంగా అతిధులను ఆలయ కార్యనిర్వహణాధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ నంది మండపంలో ప్రత్యేక ఆశీర్వచన పూజలను జరిపించి ఆశీర్వదించారు. కాగా తెల్లవారు జామునుంచి రాత్రి వరకు ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య లక్ష మందికి పైగా ఉంటారని అధికారులు అంచనా వేసారు.

## వేపాడలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు

**భవానీ ఉపాసకులు భవానీ శంకర్ సారథ్యంలో ప్రత్యేక పూజలు**

**అన్నసమారాధనలో పాల్గొన్న వేలాది మంది భక్తులు**

**డప్పు వాయిద్యాలతో జంట గ్రామాల్లో స్వామి, అమ్మవార్ల ఊరేగింపు**



**వేపాడ, మార్చి 8 (ఆంధ్రపత్రిక):**మండల కేంద్రం వేపాడలో శుక్రవారం మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.గ్రామానికీ చెందిన భవానీ ఉపాసకులు భవానీ శంకర్ సారథ్యంలో ఉదయం స్వామి అమ్మవార్ల దివ్య కళ్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అలాగే మధ్యాహ్నం 12గంటల నుంచి భారీ అన్నసమారాధన ఏర్పాటు చేయగా వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం 6గంటలకు నుంచి తిరువీధిలో ఘటాల ఊరేగింపు,తీన్మార్,కాంగో,బ్యాండు మేళాలు,సాము గరిడీలు,విశాఖ వారిచే నేల డాన్సులు,అరిగిపాలెం వారిచే నూకాంబిక కోలాటం,సింహాద్రి అప్పన్న గరడీలు వేడుకగా జరిగాయి.అలాగే నారాయణరావు గ్రూపు డాన్సులు,పార్వతీపురం శక్తి వేషాలు,భారీ ఎత్తున బాణసంచా కాల్పులతో మహా శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.

### ముత్యాలమ్మ అమ్మవారిని
## దర్శించిన విప్పర్తి వేణుగోపాలరావు



**అయినవిల్లి.మార్చి 8 (ఆంధ్రపత్రిక):**మండలంలోని అయినవిల్లి లంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని శుక్రవారం ఉమ్మడి జిల్లాలా జిల్లా పరిషత్ చైర్మన్ మరియు పి.గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ విప్పర్తి వేణుగోపాలరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్బంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలపై ఉండాలనీ రానున్న ఎన్నికలలో ఘనవిజయం సాదించి రాష్ట్రంలో మరల రెండవసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలవడం ఖాయమని అన్నారు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం నాఅదృష్టం అని అన్నారు అయన వెంట అయినవిల్లి లంక వైసిపి సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్, ఎంపిటిసి దాసరి శైలజ వీరస్వామి,గోడి ప్రసాద్,బోక్కా సత్యనారాయణ,అడ్డగళ్ల సాయిరాం,పలువురు వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివయ్యకు ప్రత్యేక పూజలు





**కోరుకొండ,మార్చి 8 (ఆంధ్రపత్రిక):**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజానగరం నియోజకవర్గంలో పలు గ్రామాలలో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువ జామున నుండి భక్తులు అధిక సంఖ్యలో శివాలయానికి చేరుకుని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా సీతానగరం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయాన్ని, సీతానగరం గ్రామంలో ఉన్న కృష్ణాలయం, రామాలయంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వంగలపూడి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మృత్యుంజయ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వంగలపూడి గ్రామం నుండి అధిక సంఖ్యలో భక్తులు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పట్టిసీమకు తరలి వెళ్ళనున్న సందర్భంగా త్రాగునీరు, ఉచిత వైద్య శిబిరం కేంద్రాలను ఏర్పాటు చేశారు. అనంతరం స్థానికులు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ చేశారు. కోరుకొండ మండలం జంబుపట్నం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఉమా సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుకొండ మండలం కనుపూరు శివాలయంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని కొండపైనున్న పంచలింగ జ్యోతి స్వరూపుడు స్వయంభు శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఈసందర్భంగా తెలియజేశారు.ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు గ్రామ సర్పంచ్ కరణం రమణ, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు కళ్యాణం చిట్టిబాబు, జాజుల నాగేశ్వరరావు, కర్రి దొరబాబు, ఎరుబండి సత్తిబాబు, దొడ్డి నాగేశ్వరరావు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ సముదాయంలో ఉన్న జ్యోతిర్లింగాల దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బూరుగుపూడి గ్రామంలో విశ్వేశ్వర స్వామి వారి ఆలయం నందు ధర్మకర్త క్రొవ్విడి సత్రాజు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, విశేష అర్చనలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. బూరురుగుపూడి తదితర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాక్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**సామర్లకోట,మార్చి 8 (ఆంధ్రపత్రిక):**రాక్ సిరామిక్స్ పరిశ్రమలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు.పరిశ్రమలో మహిళా ఉద్యోగులను, మహిళా కార్మికులను పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ కల్లోల్ కుమార్ ఘోష్ ఘనంగా అభినదించి నూతన వస్త్రాలు అందజేశారు.ఈ సందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుంది అని సంస్థ వైస్ ప్రెసిడెంట్ కల్లోల్ కుమార్ ఘోష్ అన్నారు. మహిళల ఆరోగ్య పర జాగ్రత్తపై మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నవీన్ వివరిస్తూ ఆరోగ్య చిట్కాలు, వడ దెబ్బ, సిపిఆర్ టెక్నిక్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ హెచ్ ఆర్ అండ్ అడ్మిన్ టి.నిరజ్ కుమార్, సేఫ్టీ మేనేజర్ బాలాజీ, పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ విజియెస్ కుమార్, రాక్ సంస్థలో పని చేసే మహిళా ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

శ్రీ సిద్ధరాజ దత్తాత్రేయ స్వామి ఆలయంలో

# విశేష అభిషేకాలు, పూజలు



**తొట్టంబేడు, మార్చి 8 (ఆంధ్ర పత్రిక):** తొట్టంబేడు మండలంలోని రౌతు సూరమాల గ్రామంలో వెలసియున్న శ్రీ సిద్ధరాజు దత్తాత్రేయ స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని స్వామివారికి శుక్రవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించడం జరిగింది. భక్తులు శ్రీ సిద్ధమంగళ స్తోత్రం పఠించి, శ్రీ గురు చరిత్ర పారాయణం చేశారు. సాయంత్రం స్వామివారికి దత్త హారతి ఇవ్వడం జరిగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# అర్ధనారీశ్వర స్వామి గుడికి పోటెత్తిన భక్తజనం



**తొట్టంబేడు, మార్చి 8 (ఆంధ్ర పత్రిక):** తొట్టంబేడు మండలంలోని పూడి గ్రామ రెవెన్యూ సరిహద్దులలో స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న శ్రీ స్వయంభు అర్ధనారీశ్వర స్వామి గుడికి మహాశివరాత్రి పర్వదినాన్ని పుష్కరించుకుని వేలాదిగా భక్తులు శుక్రవారం ఇచ్చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి,శ్రీకాళహస్తి పట్టణం నుంచి భక్తులు తరలివచ్చారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి గుడికి అనుబంధంగా ఉన్న ఈ దేవాలయంలో ఉన్న శివలింగానికి స్వామి వారు ప్రత్యేకంగా అలంకరించినటువంటి పూలతో కనులు విందుగా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన అధికారులు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# జై గురుదేవ్ నామస్మరణతో పునీతులు కండి



**వి.కోట మార్చి 08(ఆంధ్ర పత్రిక):** వికోట పట్టణంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రి ఎదురుగా సీర్వీసమాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అన్నదానం జరిగింది. నెలలో రెండుసార్లు అమావాస్య,పౌర్ణమి రోజుల్లో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, జై గురుదేవ్ నామాన్ని జపిస్తూ మానవులంతా శాఖాహారులుగా మారాలని వారు కోరారు. కలియుగంలో జరిగే కర్మలన్నిటి నుంచి ఉపశమనం పొందాలంటే జైగురుదేవ్ నామమొకటే మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్వి సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామిని

# దర్శించుకున్న బొజ్జల బృందమ్మ



**తొట్టంబేడు, మార్చి 8 (ఆంధ్ర పత్రిక):** తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు పంచాయతీ పాతూరు గ్రామంలో వెలసియున్న రామలింగేశ్వర స్వామిని శుక్రవారం బొజ్జల బృందమ్మ దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహిమాన్వి తమైన స్వామిని దర్శించుకున్నారు. తొట్టంబేడు మండలపార్టీ అధ్యక్షులు గాలిమురళి నాయుడు ఆమెకు ఘనంగా స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేయించారు. మహిళాదినోత్సవ సందర్భంగాబృందమ్మ ఆ గ్రామ మహిళలు దుస్సాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దశరదాచారి, ముని రాజా నాయుడు, డాక్టర్ ఉమేష్, నెమలూరు బుజ్జి, మునిరాజు యాదవ్, మిన్నల్ రవి, ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య, బాలసుబ్రమణ్యం, భాస్కర్, వెంకటేష్ తదితర నాయకులు గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# పరమేశ్వరుని సేవలో స్టార్ కృష్ణ..



**ఏర్పేడు,మార్చ్ 8,(ఆంధ్ర పత్రిక):** పాపానాయుడు పేటలోని గుడిలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామిగా వెలసివున్న పరమేశ్వరున్ని అంబేడ్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేడ్కర్ స్టార్ కృష్ణ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు దర్శన ఏర్పాట్లు చేసినారు. అర్చకులు స్టార్ కృష్ణ ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్నేహితులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ముత్తుముల



**బేస్తవారిపేట, మార్చి 8(ఆంధ్ర పత్రిక):** బెస్తవారిపేట మండలం, జగ్గంబొట్లక్రిష్టాపురం గ్రామంలోని సిద్ది ఆదిభైరవ ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘణంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి హాజరై ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను, మొదటి జత కాండ్లతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ బేస్తవారిపేట మండల అధ్యక్షుడు సో రెడ్డి మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం



**డోన్, మార్చి 8, ఆంధ్ర పత్రిక:** టీడీపీ తోనే అభివృద్ధి సాధ్యమని డోన్ అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. డోన్ పట్టణంలో ని కొండపేట, చిగురమాన్ పేట, సుందర్ సింగ్ కాలనీ,టీచర్స్ కాలనీలో శుక్రవారం డోన్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీకి ఓట్లేసి చంద్రబాబుకు పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు. కొండపేటలోని పలు వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుని తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మాజీ సర్పంచ్ టీ ఇ కేశవయ్య గౌడ్, రాజా థియేటర్ యజమాని మల్లికార్జున గౌడ్, శాంతి టైప్ ఇనిస్టిట్యూట్ శ్రీరాములు,అద్వకేట్ ఈశ్వరయ్య, తిమ్మయ్య యాదవ్ లను కలుసుకున్నారు. ఎన్నికల్లో సహక రించాలని కోరారు. తన తండ్రి మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో డోను నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జగన్ అరాచక పాలనను అంతమొందించాలని కోరారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోటిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోట్రీ కే ఫణిరాజ్, వలసల రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టీ ఇ కేశన్న గౌడ్,సుధీష్ రాజ్, చంద్రపల్లి వెంకటరమణ ఆచారి, దేశం నాయకులు మర్రి రమణ ఓబులాపురం శేసిరెడ్డి చిట్యాల మద్దయ్య గౌడ్,శీలం భాస్కర నాయుడు, కిరణ్ యాదవ్, ఎరుకలచెరువు శివ, ఓం ప్రకాష్, చిన్న పూజర్ల ఎల్లా గౌడ్, టైలర్ ఖాజా, జనసేన నాయకులు బుక్ స్టాల్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో

# మార్మోగిన దక్షిణ కైలాసం

**స్వామి అమ్మవార్ల దర్శనార్థం అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు**

**భక్తులకు అసౌకర్యం తలెత్తకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు**



**శ్రీకాళహస్తి ,మార్చి 8 (ఆంధ్ర పత్రిక):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర క్షేత్రంలో భక్తులు శివనామస్మరణతో మారు మోగింది. వేలాది మంది భక్తులు వాయు లింగేశ్వరుని సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక అమ్మవారిని దర్శించుకోవడానికి క్యూలైన్లు భక్తులు బారులు తీరారు. ఆలయ అధికారులు వారికి ఎటువంటి అసౌకర్యం తల ఎత్తకుండా మంచినీళ్లు మజ్జిగ బిస్కెట్లు పంపిణీ చేశారు. స్వామివారికి తలనీలాలు సమర్పించి సువర్ణముఖి నదిలో పుణ్య స్థానాలు చేశారు. వివిధ స్వచ్ఛంద, సంస్థలు సంఘాలు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, మజ్జిగ పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి ఆలయంలో వివిధ రకాల పుష్పాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. విద్యుత్ కాంతులతో శ్రీకాళహస్తి స్వామి ఆలయం దేదీప్యమానంగా వెలిగింది. మహాశివరాత్రి రోజున జాగరణ చేయడానికి ఎంతో మంది భక్తులు విచ్చేసి భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఎప్పటికప్పుడు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు , ఆలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్అంజూరు తారక శ్రీనివాసులు నాగేశ్వరరావు, ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూశారు.

ఓం శివోహం హరనామస్మరణతో

# మార్మోగిన శైవక్షేత్రాలు



**వి.కోట, మార్చి 08(ఆంధ్ర పత్రిక):** వి.కోట పట్టణం ఈశ్వర్ నగర్లోని శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయంలో ఉద యం అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలతో పూజలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచే భక్తులు స్వామి వారి దర్శనానికై బారులు తీరారు. అనంతరం సాయంత్రం స్వామివారినీ ప్రత్యేకంగా రంగురంగుల పుష్పాలతో అలంకరించారు. రాత్రి స్వామి వారి ఊరేగింపు పట్టణ పురవీధుల గుండా విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. హరికథా విద్వాంసులు చక్కటి శివపురాణంతో భక్తులను ఆకట్టుకున్నారు. భక్తులు అత్యంత భక్తిప్రపత్తులతో స్వామివారిని కొలిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆలూరి సీతారామయ్య, కమిటీ సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో

# ఘనంగా మహిళా దినోత్సవం



**వి.కోట, మార్చి 08(ఆంధ్ర పత్రిక):** స్థానిక చౌడేపల్లి రోడ్డులోగల విజయవాడ వారి శ్రీ చైతన్య టెక్నో కరిక్యులమ్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుక్రవారం వేడుకగా జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మహిళా టీచర్లందరికీ ఆటలపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ఏజియం సురేష్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు భాధ్యతగల తల్లిగా ,చెల్లిగా, గృహిణిగా, ఉద్యోగిగా అనేక రకాలైన పాత్రలు విజయవంతంగా కొండత ఓపికతో పోషిస్తున్నారని కొనియాడారు. తమ సంస్థలోని మహిళామణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్.ఐ చక్రధర్, ప్రిన్సిపల్ అరుణ రెడ్డి, డీన్ లక్ష్మీనారాయణ, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శించుకొన్న రాజకీయ ప్రముఖులు

**- ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభం**

**-ధ్వజ స్తంభం ప్రతిష్టాపన**





**ఎమ్మిగనూరు, మార్చి 8 (ఆంధ్ర పత్రిక):** మండల పరిధిలోని చెన్నాపురం గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ. ఈశ్వర్ స్వామి వారి దేవాలయం శుక్రవారం ప్రారంభోత్సవం పురస్కరించుకుని ప్రముఖ రాజకీయ నాయకులు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి. సమన్వయకర్త బుట్టా రేణుక. మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి లు దేవాలయం నందు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. శుక్రవారం చెన్నాపురం గ్రామంలో శ్రీ ఆంజనేయ. ఈశ్వర్ స్వాములు దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. నాలుగు రోజులు పాటు జరిగిన పూజా కార్యక్రమాలు మొదటి రోజు బుధవారం 6 వ తేదీన ఉదయం 8 గంటల గంగ పూజ. గోవు పూజ. యోగ శాల వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 7వ తేదీ దుర్గ రుద్ర హోమమం లు ఆదివాస హోమమం. మహా మంగళహారతి. తీర్థ ప్రసాద వినియోగం. 8 వ తేదీన విగ్రహాలకు అభిషేకం. గర్త పూజ. యంత్ర ప్రతిష్ట. విగ్రహ ప్రతిష్ట. ప్రాణ ప్రతిష్ట. క క్ష జ్వల. బలిహారణ. ప్రతిష్ట హోమమం. పూర్ణా హుతి స్వామి వారిని దర్శించుకుని నైవేద్యం సమర్పించడం జరుగుతుంది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో పరమశివునకు రుద్రాభిషేకం మరియు రాత్రి12. 30 ని. లకు నుండి 2 గంటల వరకు చతుర్దశితిథులలో శ్రీ పార్వతీ పరమేశ్వరులకు కళ్యాణ మహోత్సవం. 9వ తేది శనివారం ఉదయం 8-30 నుండి పల్లకి సేవ జరిగింది. మండలంలోని చెన్నాపురం గ్రామంలో పర్యటించి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆశీర్వాద ఆంజనేయ ఈశ్వర స్వామీ దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా దేవాలయంలో ధ్వజస్థంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని దేవాలయంలో గల ఆశీర్వాద ఆంజనేయ స్వామీ వారిని, ఈశ్వరున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో గల ప్రజల సకల కష్టాలు తొలగించి వారికి సుఖ సంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామీ వార్లను మనసారా కోరుకుంటున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి

# షార్ట్ సర్క్యూట్‌తో భవంతిలో మంటలు

**అగ్నిమాపక కేంద్రం లేక నానా పాట్లు**



**వి.కోట మార్చి08 (ఆంధ్రపత్రిక):** వి.కోట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా గల డీఆర్ కుమార్ కు చెందిన బహుళ అంతస్తుల భవనంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. భవనం ఎదురుగా ఉన్న దుకాణదారులు స్థానికులను హెచ్చరించడంతో వెంటనే ఇళ్లలోని వారు స్పందించారు. దీంతో ఎలాంటి ప్రాణనష్టం జరుగకుండా భవనంలో ఉన్నవారు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉండగా ఎందరో ప్రజా ప్రతినిధులకు పదుల సంఖ్యలో విన్నవించినా వికోట పట్టణానికి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని స్థానికుల ప్రభుత్వానికి. మొరపెట్టుకోతున్నారు.

# తుంగభద్ర నది ఒడ్డున అక్రమ మద్యంపై దాడులు




**మంత్రాలయం కోసిగి మార్చి 8(ఆంధ్రపత్రిక):** కోసిగి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో 08-03-2024 సెబ్ అడిషనల్ డైరెక్టర్ అయిన జిల్లా ఎస్ పి మరియు డి ఎస్ ఈ ఓ ఆదేశాల మేరకు కర్నూలు ఎన్ఫోర్స్మెంట్ సూపర్ ఇంటెండెంట్ పర్యవేక్షణలో శుక్రవారం నాడు కోసిగి సెబ్ స్టేషన్ లిమిట్స్ లో కర్ణాటక అక్రమ మద్యం పైన దాడులు నిర్వహించడం జరిగింది. తుంగభద్ర నది ఒడ్డున కర్ణాటక అక్రమ మద్యం తరలించడానికి సిద్ధంగా ఉన్న ఒక వ్యక్తి వద్ద నుంచి 60,480/- రూపాయల విలువ చేసే 10.బాక్సుల ఒరిజినల్ ఛాయిస్ విస్కీ మధ్యాన్ని సెబ్ అధికారులు స్వాదీనపరుచుకోవడం జరిగింది. ఈ మద్యం 960.టెట్రా ప్యాకెట్స్‌లో మొత్తం 86.4. లీటర్లుగా ఉందని అన్నారు. నిందితున్ని కోసిగి మండల పరిధిలోని కందుకూరు గ్రామానికి చెందిన బోయ వీరారెడ్డిగా గుర్తించడం జరిగిందని వీరారెడ్డి పై గతంలో అక్రమ మధ్యంకి సంబంధించిన కేసులు కూడా నమోదు అయ్యి ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపర్ ఇంటెండెంట్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సెబ్ ఇన్ స్పెక్టర్ బాషా కానిస్టేబుల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరులను అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధం



**వి.కోట మార్చి08 (ఆంధ్ర పత్రిక):** వికోట పట్టణంలో గత సోమవారం జరిగిన ప్రతిష్టాత్మక శ్రీవీరాంజనేయ స్వామి వారి పుష్పపల్లకి ఊరేగింపు సందర్భంగా జరిగిన ఘటనపై మాజీ మంత్రి అమరనత్త రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు నిర్వర్తించేందుకు వెళ్తున్న, ప్రభుత్వానికి ప్రజలకు వారదులైన జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. పలమనేరు పెద్దపంజాణి ఎస్సై శ్రీనివాసులు దురుసు ప్రవర్తనను ఖండించారు. ఎస్సైకు ,విలేకరులకు జరుగుతున్న వాగ్వాదంలో కల్పించుకుని విలేకరులకు మద్దతుగా మాట్లాడిన చెంగప్ప గౌడును తీవ్రంగా గాయ పరిచడం హేయమైన చర్య అన్నారు..ఆయనతోపాటు పలమనేరు నియోజకవర్గ తేదేపా నాయకులు పాల్గొన్నారు.

# కాటవరం గ్రామంలో బత్తుల ఆత్మీయ కలయిక



**కోరుకొండ, మార్చి 8 (ఆంధ్రపత్రిక) :** సీతానగరం మండలం, కాటవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులతో చిట్టూరి రంగారావు (క్లస్టర్ - 3) ఆధ్వర్యంలో " రాజానగరం తెలుగుదేశం /జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి "బత్తుల బలరామకృష్ణ" ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీలు సమన్వయంతో పనిచేసి తన విజయానికి సహకరించాలని బలరామకృష్ణ కోరారు. ఈకార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెలుగు దేశం పార్టీ సీతానగరం మండలం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా వంగలపూడి గ్రామంలో మహా శివ రాత్రి సందర్భంగా ప్రసిద్ధ దేవాలయం పట్టీసీమ వెళ్లే భక్తజనులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించి బలరామ కృష్ణ పూజలు చేశారు. ఈకార్య క్రమంలో వారి వెంట జనసేన పార్టీ సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు పెద్దలు పాల్గొన్నారు.



# మళ్లీ వైసిపిదే విజయం

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ విజయ సాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా తనదైన రీతిలో విమర్శలు గుప్పిం చారు. 2014 - 19 మధ్య కాలంలో రాష్ట్రానికి చేసిన మోసం, అబద్దాలు, అమలు చేయని వాగ్దాలన్నింటికీ భిన్నంగా ఈ కూటమి ఎలా ఉంటుంది.? అంటూ ప్రశ్నించారు. ఇది మరో ప్యాకేజీతో ఏర్పడిన పొత్తు అని మండిపడిన ఆయన.. మూడు కాళ్ల కూటమి కుర్చీ కూలిపోతుందంటూ జోస్యం చెప్పారు. 'ఏపీలో సుస్థిర ప్రభుత్వం కోసం వైసీపీకే ఓటు వెయ్యాలి.' అంటూ సోషల్ మీడియా వేదికగా పిలుపునిచ్చారు. అటు, ఎన్నికల ప్రచారంలో నేతలు దూసుకెళ్తున్నారు. ఇప్పటికే సిద్ధం సభలతో సీఎం జగన్ ప్రచారంలో వేగం పెంచారు. 'వైనాట్ 175' లక్ష్యంగా తమదైన రీతిలో ప్రజలతో మమేకమవుతున్నారు.

# ఎపికి ప్రత్యేక హోదా అవసరం

(మొదటిపేజీ తరువాయి)

షర్మిల వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి బీజేపీ, పాలక, ప్రతిపక్షం చేసిన మోసాలను వివరించాలని సూచించారు. వీరి కారణంగానే ఎపి మోసపోయిందని, ప్రత్యేకహోదాను కోల్పోయిందని అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఉద్యమించాలని నిర్ణయించిందని, ప్రత్యేక హోదా ఉద్యమం బుజాన వేసుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గొర్రెల్లాగా ఉండొద్దని సింహాల్లా బయటకు రావాలని పిలుపిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు, సీఎం జగన్‌ను నమ్ముకుని పదేళ్లుగా గొర్రెల్లాగా ఉన్నామని, ఇక నుంచి అయినా సింహాల్లాగా గర్జించాలని సూచించారు. ప్రత్యేక హోదా కోసం మనం సింహాల్లా పోరాడి సాధించుకోవాలని.. అవసరమైతే లాక్కోవాలని షర్మిల అన్నారు. ఏపీ రాష్ట్రానికి నరేంద్రమోదీ ఏం చేశారని పవన్ కల్యాణ్.. ప్రధాని మోదీ అంటే గౌరవం అని అంటున్నారని, మోదీ డీఫాల్టర్ కాదా? ఇచ్చిన హామీలు ఒక్కటైనా అమలు చేశారా? అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా లేదని.. పోలవరం.. విభజన హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి వైఎస్ హయంలో 54 ప్రాజెక్టులు ప్రారంభించారని.. ఇప్పుడు అధికారంలో ఉన్న జగన్ ప్రాజెక్టులను నీరుగార్చారని విమర్శించారు. ఇచ్చిన మాటను జగన్ మడత పెట్టారని.. ఆయన వైఎస్ వారసుడా? అంటూ ఎద్దేవా చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం పోరాడేవాళ్లు లేరు కాబట్టే తాను ఏపీ ప్రజల కోసం వచ్చానని షర్మిల అన్నారు. రాష్ట్రంలో యువత ఉద్యోగాలు లేక ఆత్మహత్య లు చేసుకుంటున్నారని, ప్రత్యేక హోదా సాధించులోలేకపొతే ఏపీకి భవిష్యత్తు లేదంటూ భావోద్వేగానికి గురయ్యారు. బీజేపీ, పాలక, ప్రతిపక్షం మోసం చూస్తుంటే తనకే బాధగా ఉందన్నారు. ప్రత్యేక హళదా కోసం కాంగ్రెస్ పార్టీగా డిక్లరేషన్ ఇచ్చామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతోనే సాధ్యమని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.

# తగ్గిన సిలిండర్ల ధరలు..

(మొదటిపేజీ తరువాయి)

కానుక ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ..మహిళా దినోత్సవ కానుకగా ఎల్పిజి సిలిండర్ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఈ ప్రకటన చేశారు.ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో రూ.100 తగ్గింపు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ లో ప్రధాని మోదీ ఈ సమాచారాన్ని ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్‌పీజీ సిలిండర్ల ధరను రూ. 100 తగ్గించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై విపక్షాలు స్పందించాయి. మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తిని బలపరిచే క్రమంలో వంట గ్యాస్ ధరను సిలిండర్‌కు రూ. 100 చొప్పున తగ్గించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే కేంద్రం నిర్ణయంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ ఎత్తుగడేనని, ఇది మోదీ సర్కార్ మోసపూరిత చర్యని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే ఆక్షేపించారు.

# వందలాది మత్స్యకారుల ఆందోళనలు..



(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు. యు.కొత్తపేట మండలం కోనపాపపేటలో వందలాది మత్స్యకార కుటుంబాలు కాకినాడ - అద్దరిపేట రహదారిపై బైఠాయించాయి. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.వ్యర్థాలను సముద్రంలోకి వదలడం వల్ల మత్స్య సంపద తగ్గిపోయే ప్రమాదం ఉందని.. తమ జీవనోపాధిని దెబ్బతీసే పైపు లైన్లను తక్షణమే తొలగించాలని నినాదాలు చేశారు. మూడు రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే వారే కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై బోటును తగలబెట్టి నిరసన తెలిపారు. కొందరు ఆందోళనకారులు ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. స్థానికులు వారిని అడ్డుకున్నారు. రహదారిపై బైఠాయించడంతో ఇరువైపులా ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది.

# ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు..

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఎంజీ బీఎస్ నుంచి ఫలక్ నుమా వరకు మొత్తం 5.5 కిలోమీటర్ల పొడవునా 4 స్టేషన్లతో ఈ రైలు మార్గాన్ని నిర్మించనున్నారు.రూ. 2వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇది ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ హైదరాబాద్.. అన్నారు. దీనిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు ఎంతో మంది కష్టపడ్డారు.. ఆ గుర్తింపును కాపాడే బాధ్యత మా ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపైనే దృష్టి పెడతామన్నారు. మూడేండ్లలో ప్రాజెక్టు పూర్తయ్యేలా సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. హైదరాబాద్ కు తాగునీరు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ది అన్నారు . ఎంజీబీఎస్, దారుల్ షిఫా జంక్షన్, పురాణా హవేలీ, ఇత్తేబాద్ చౌక్, అలీ జాకోట్ల, మీర్ మోమిన్ దర్గా, హరిబౌలీ, శాలిబండ, షంషీర్ గంజ్, అలియా బాద్ ప్రాంతాల మీదుగా ఫలక్ నుమా వరకు ఈ మెట్రో లైన్ నిర్మాణం జరగనుంది. సాలర్ జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్ నుమా ఏరియాల్లో స్టేషన్లను నిర్మించనున్నారు. మతపరమైన చారిత్రక కట్టడాలకు డ్యామేజీ లేకుండా రోడ్డు విస్తరణను 100 ఫీట్లకే పరిమితం చేశారు. స్టేషన్ల వద్ద రోడ్డును 120 ఫీట్లకు విస్తరించాలని నిర్ణయించారు. ఈ లైన్ అందుబాటులోకి వస్తే చార్మినార్,సాలర్ జంగ్ మ్యూజియం వంటి చారిత్రక కట్టడాలను చూసేందుకు పర్యాటకులకు సౌకర్యంగా ఉటుంది. శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం వెంట ఎంపీ అసదుద్దీన్ తదితరులు ఉన్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్ నుమా వరకు మెట్రోను పొడగించనున్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల పొడవునా ఈ రైలుమార్గంలో 5 మెట్రో స్టేషన్లు ఉంటాయి. దీనికి రూ.2 వేల కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. నిర్మాణం పూర్తయితే సికింద్రాబాద్ నుంచి జేబీఎస్, ఎంజీబీఎస్ మీదుగా పాతబస్తీకి ప్రయాణం చేయొచ్చు. సాలార్ జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షంషిర్ గంజ్, ఫలక్ నుమా మెట్రో స్టేషన్లు ఉంటాయి. మత పరమైన నిర్మాణాలకు ఆటంకాలు సృష్టించకుండా మెట్రో నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. కేటాయించిన నిధుల్లో రూ.వెయ్యి కోట్లు స్థల సేకరణకే వెళ్తాయని అధికారులు చెబుతున్నారు.

# కలసి పని చేయండి

(మొదటిపేజీ తరువాయి)

సంకల్పాన్ని చంద్రబాబు ప్రకటించారు. ఈ చర్చలు కీలక దశకు చేరుకున్నాయని, సీట్ల కేటాయింపుపై మాట్లాడుకుంటున్నారని తెలుస్తోంది. ఒకవైపు పొత్తుపై చర్చిస్తూనే మరోవైపు ఏపీలో రాజకీయ పరిణామాలు, పరిస్థితులపై చంద్రబాబు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. తాజాగా టీడీపీ సీనియర్ నేతలు, టికెట్ ఆశావహకులతో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. పార్టీ నేతలు, వివిధ నియోజకవర్గాల ఇంచార్జ్‌లతో చంద్రబాబు వరుసగా మాట్లాడుతున్నారు. తొలి విడత అభ్యర్థుల సీట్ల ప్రకటన అనంతరం ఆయా నియోజకవర్గాల్లో పరిస్థితులపై అభ్యర్థులతో చంద్రబాబు నేరుగా చర్చిస్తున్నారు. విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయాలను అర్థం చేసుకుని కలిసి పనిచేయాలని నాయకులకు చంద్రబాబు సూచిస్తున్నారు. 12 నియోజకవర్గాలకు చెందిన నేతలతో చంద్రబాబు స్వయంగా మాట్లాడి ఎన్నికలకు సిద్ధం కావాలని సూచనలు చేశారు. యర్రగొండపాలెంకు చెందిన పార్టీ నేతలు మన్నె రవీంద్ర, ఎరిక్సన్‌లతో చంద్రబాబు మాట్లాడారు. ఇద్దరు నేతలు కలిసి పనిచేయాలని సూచన చేశారు. ఇక పార్వతీపురం నియోజకవర్గానికి చెందిన విజయ్, మాజీ ఎమ్మెల్సీ జగదీశ్‌లు కలిసి పనిచేయాలని చంద్రబాబు కోరారు. పార్వతీపురంలో విజయ్‌ను గెలిపించేందుకు కృషి చెయ్యాలని జగదీశ్‌కు సర్ది చెప్పారు. ఇక నంద్యాల నియోజకవర్గంలో భూమా బ్రహ్మానంద రెడ్డి, సీనియర్ నేత ఫరూక్‌లతో చంద్రబాబు మాట్లాడారు. ఫరూక్‌కు సహకరించాలని బ్రహ్మానంద రెడ్డికి టీడీపీ అధిపతి సూచన చేశారు. కళ్యాణదుర్గంలో సీటు దక్కించుకున్న సురేంద్ర బాబుకు పూర్తి సహకారం అందించాలని ఉమా మహేశ్వర నాయుడు, హనుమంత రాయ చౌదరీలను చంద్రబాబు కోరారు.

# కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ స్థానం నుంచి చల్లా వంశీచంద్ రెడ్డి పోటీ చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. కానీ ఈ స్థానాన్ని ప్రకటించకుండా కాంగ్రెస్ అధిష్టానం నలుగురి జాబితా ప్రకటించింది. .జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్, నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్, చేవెళ్ల నుంచి సునీత మహేందర్ రెడ్డి పేర్లు జాబితాలో చోటుచేసుకున్నాయి.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. 36 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. కర్ణాటక, కేరళ, హరియాణ, త్రిపుర, సిక్కిం, మేఘాలయ, మణిపుర్ రాష్ట్రాల్లో అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్‌నగర్ నుంచి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డిని పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల ఆ నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ఏఐసీసీ అభ్యర్థుల జాబితాపై కసరత్తు ముమ్మరం చేసింది. ఢిల్లీలో టీపీసీసీ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం అయ్యింది. రాహుల్ గాంధీ కేరళ వాయనాడ్ నుంచి పోటీ చేస్తారని ఏఐసీసీ స్పష్టం చేసింది. ఇక మార్పు చేర్పులు పూర్తి అయ్యాక, తుది జాబితాను ప్రకటిస్తామని పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ నుంచి 7 స్థానాలకు అభ్యర్థులు ఖరారు అయ్యినట్లు సమాచారం వచ్చినా ఎందుకనో నాలుగుసీట్లను మాత్రమే ప్రకటించారు. చేవెళ్ల నుంచి మాజీమంత్రి పి.మహేందర్ రెడ్డి భార్య సునీతా మహేందర్ రెడ్డి పేరును ప్రకటించారు. వీరిద్దరూ ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. ఆమె జడ్పీ ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. గురువారం ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జై రాం రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ భేటీకి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో తెలంగాణ నుంచి పోటీ చేసే లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. నియోజకవర్గాల వారీ బలాబలాలు, సామాజిక సమీకరణల ప్రకారం అభ్యర్థుల ఎంపికపై చర్చలు జరిపారు. పదిమంది పేర్లతో తొలి జాబితా విడుదల అవుతుందని ప్రచారం జరిగింది. తెలంగాణలో 17 లోక్‌సభ నియో జకవర్గాలున్నాయి. మహబూబ్‌నగర్ నుంచి వంశీచందర్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ప్రకటించారు. దీంతో మిగతా 16 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా వెలువడాల్సి ఉంది. కాగా, సికింద్రాబాద్, పెద్దపల్లి, నల్గొండ, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి స్థానాలపై ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం.కేరళ–తెలంగాణ లోక్‌సభ అభ్యర్థుల జాబితా ఖరారు చేసేందుకు నిర్వహించిన కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. కేరళ వయనాడ్ నుంచి రాహుల్ పోటీ చేస్తారని ఏఐసీసీ ప్రకటించింది. 2019 ఎన్నికల్లో రాహుల్ వయనాడ్‌తో పాటు అమేథీలో కూడా పోటీ చేశారు. అమేథీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి స్మృతీ ఇరానీ రాహుల్ గాంధీని ఓడించారు. అమేథీలో ఓడినా వాయనాడ్‌లో మాత్రం ఘన విజయం సాధించారు. అయితే ఈసారి వాయనాడ్‌లో ఇండియా కూటమి మిత్రపక్షం సీపీఐ ఇప్పటికే అభ్యర్థిని ప్రకటించిందని, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా సతీమణి అనీ రాజాను అభ్యర్థిగా ప్రకటించారని ప్రచారం జరిగింది. దీంతో రాహుల్‌ను తెలంగాణ నుంచి కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న ఖమ్మం నియోజకవర్గం నుంచి పోటీ చేయించేందుకు తెలంగాణ పీసీసీ ప్రయత్నించింది. అయితే ఈ ఊహాగానాలకు చెక్ పెడుతూ రాహుల్ వయనాడ్ నుంచే పోటీ చేస్తారని ఏఐసీసీ స్పష్టం చేసింది. కాంగ్రెస్ తొలి జాబితాలో తిరువనంతపురం నుంచి శశి థరూర్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ పేర్లు కూడా చేరాయి. ఈ ఇద్దరు అనుభవజ్ఞుల పేర్లను కూడా మొదటి జాబితాలో చేర్చడం విశేషం. బీజేపీ ఇప్పటికే 9 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రచారం కూడా ముమ్మరంగా చేస్తోంది. ఈ తరుణంలో ఏఐసీసీ కేవలం నలుగురి పేర్లతో తొలి జాబితా విడుదల చేయడం గమనార్హం.

# ఎన్నికల వేళ కాంగ్రెస్‌కి ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)



అధికారం తమకు లేదని స్పష్టం చేసింది. కాంగ్రెస్ పార్టీ అకౌంట్లను స్తంభింప చేసి, బకాయిలు వసూలుకు ఐటీ శాఖ చర్యలు తీసుకోవడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. ఐటీ శాఖ చర్యను పది రోజుల పాటు సస్పెండ్ చేయాలని, ఈలోపు తాము హైకోర్టుకు వెళ్తామని ఐటీఏటీ కాంగ్రెస్ తరఫు న్యాయవాది వివేక్ తన్ఖా అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను కోరారు. ఫిబ్రవరి 22న విచారణ సందర్భంగా ఆయన తన వాదనను కోర్టు ముందుంచుతూ, పార్టీ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని, ముఖ్యంగా ఎన్నికల ప్రచారానికి నిధులు అవసరమని తెలిపారు. అయితే ఈ వాదనను ఐడీ శాఖ తోసిపుచ్చింది. బకాయిల వసూలుకు తమ చర్య అవరోధం కాదని, ఆ పార్టీకి తగినన్ని నిధులున్నాయని చెబుతోంది. కాంగ్రెస్ పార్టీ బ్యాంకు అకౌంట్లను ఐటీ శాఖ స్తంభింపచేసినట్టు కాంగ్రెస్ కోశాధికారి అజయ్ మాకెన్ ఇటీవల ఆరోపించారు. రూ.210 కోట్ల బకాయిల పేరుతో తమ అకౌంట్లను స్తంభింపజేసినట్టు చెప్పారు. అయితే, బ్యాంకు అకౌంట్లను ఆపరేట్ చేసుకునేందుకు ఐటీఏటీ కాంగ్రెస్‌కు అనుమతి ఇచ్చినట్టు తన్ఖా ఆ తరువాత వివరణ ఇచ్చారు. ఐటీ శాఖ శాతం కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్ల లావాదేవీలను స్తంభింపజేయాలని తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేసింది.

# జగన్..బీసీలకు ఏం చేశారు?

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి, కదిరిలో నిర్వహించిన 'శంఖారావం' సభల్లో ఆయన మాట్లాడారు. తెదేపా బలం కార్యకర్తలని.. నాయకులు పార్టీ మారి వెళ్లినా పార్టీకి అండగా నిలబడేది వారేనని అన్నారు."వైకాపా నాయకులు, కార్యకర్తలకు భూంభూం, ప్రెసిడెంట్ మెడల్ కావాలేమో.. తెదేపా కార్యకర్తలు మాత్రం పార్టీ అధ్యక్షుడి పిలుపు 'రా.. కదలిరా' అంటే తరలివస్తారు. 2014లో కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం. ప్రమాదంలో చనిపోయిన ప్రతి కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు ఇస్తున్నాం. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికి రూ.100 కోట్లు ఖర్చు పెట్టాం. పలువురు కార్యకర్తల పిల్లల్ని నా తల్లి నారా భువనేశ్వరి దత్తత తీసుకుని చదివిస్తున్నారు. నాకు అక్కా చెల్లెళ్లు, అన్నదమ్ములు లేరు.. కానీ ఎన్టీఆర్ నాకు 60 లక్షల మంది అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములను ఇచ్చారు.తెదేపా నేతలు, కార్యకర్తలపై 2019 నుంచి 2024 వరకు అనేక అక్రమ కేసులు పెట్టారు. నాపైనా 22 కేసులు నమోదు చేశారు. జగన్కు ఆనాడే చెప్పా తగ్గేదే లేదని. చట్టాలను ఉల్లంఘించిన అధికారుల పేర్లు, వైకాపా నాయకుల పేర్లు రెడ్ బుక్ లో ఉన్నాయి. మేం ప్రజాధనాన్ని లూటీ చేయలేదు. మాయమాటలు చెప్పి అధికారంలో రాలేదు, పరదాలు కట్టుకుని తిరిగే వ్యక్తులం కాదు. గతంలో చంద్రబాబును అరెస్టు చేస్తే మొదట ఫోన్ చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్. ఆయన ఒక అన్నగా నిలబడతానని నాకు చెప్పారు. ఆరోజు విమానంలో రావాలంటే అతనికి అనుమతి ఇవ్వలేదు. రోడ్డు మార్గంలో వస్తే అడ్డుకున్నారు. వైకాపా అరాచకాలు, ప్రజలపై వేధింపులు చూసి తట్టుకోలేకే పవన్ తెదేపాతో కలిసి వైకాపాను ఓడించాలని నిర్ణయించుకున్నారు" అని లోకేశ్ అన్నారు.

**జగన్.. బీసీలకు ఏం చేశారు?**

కదిరి సభలో లోకేశ్ మాట్లాడుతూ వైకాపా పాలనలో 26 వేల మంది బీసీలపై అక్రమ కేసులు పెట్టారని.. 300 మందిని హత్య చేశారని ఆరోపించారు. "ఐదేళ్లుగా బీసీలకు ఏం చేశారో జగన్ చెప్పాలి. వాళ్లకు రావాల్సిన 30 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను వైకాపా ప్రభుత్వం పక్కదారి పట్టించింది. మేం అధికారంలోకి వచ్చాక బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. సబ్‌ప్లాన్ కింద ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు పెడతాం. ఆదరణ పథకం కింద రూ.5 వేల కోట్లు ఖర్చు పెట్టి పనిముట్లు అందిస్తాం" అని నారా లోకేశ్ తెలిపారు.

# ఎపిలో శివరాత్రి వేడుకలు

**అమరావతి, మార్చి 8 (ఆంధ్రపత్రిక):** శివరాత్రిని పురస్కరించుకుని ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పంచారామ క్షేత్రాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నదీస్నానాలు, సముద్ర స్నానాలు చేసి శైవాలయాల్లో పూజలు నిర్వహించారు. అమరావతి, ద్రాక్షారామం, పాలకొల్లు, విజయవాడ, శ్రీశైలం, మహానంది, కాళ హస్తి తదితర పుణ్యక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివ నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.విజయవాడ కృష్ణానదిలోని పున్నమి ఘాట్, కృష్ణవేణి, పవిత్ర సంగమంలో భక్తులు పుణ్యస్నానాలతో మొక్కు లను చెల్లించుకుంటున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయనాకి భక్తులు పోటెత్తారు. శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసారు. తెల్లవారుజా ము నుంచే శివుడికి భక్తులు శివా లయాల్లో ప్రత్యేక పూజలు చేసి.. స్వామివారిని దర్శించుకున్నారు. జగ్గయ్యపేట మండలం ముత్యాలకు భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచి కృష్ణానదిలో భక్తులు స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. తోట్లవల్లూరు మండలం ఐలూరు రామేశ్వరస్వామి ఆలయానికి భక్తులు తరలివచ్చారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా శైవలయాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. త్రిపురాంతకం, భైరవకొన, జమ్ములపాలెం, సోపిరాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. శివరాత్రిని పురస్కరించుకుని పట్టిసీమ కేత్రానికి భక్తులు తరలివచ్చారు. అటు పాలకొల్లు క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధి కంగా ఉంది. మరోవైపు పట్టిసీమ పట్టిసాచలక్షేత్రంలో భక్తుల రద్దీ కొనసా గుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. వీరభద్రేశ్వర స్వామికి వంశపారంపర్య ధర్మకర్తలు తొలిపూజ నిర్వహించారు. సామర్లకోట కుమారరామ భీమేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ద్వాంకాతిరుమల శేషాచల కొండపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శివనామస్మరణతో శివాలయం మారుమోగుతోంది. స్వామివారికి భక్తులు అభిషేకాలు నిర్వహించారు. తిరుపతి కపిలతీర్థంలో శివ రాత్రి సందర్భంగా భక్తులు పోటెత్తారు. కపిల తీర్థం జలపాతం దగ్గర భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఆపై మహిళలు పిండి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. రాజమండ్రి పుష్కర ఘాట్, కోటిలింగాల ఘాట్‌లో భక్తులు పోటెత్తారు. ఏలేశ్వరంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఏలేరు నది తీరంలో భక్తుల పుణ్యస్నానాలు ఆచరించారు.

# చిలకలూరిపేట సభకు టిడిపి కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తుండగా.. మరోవైపు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం పేరుతో సభలు నిర్వహిస్తున్నారు. ఇక చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ సభలు నిర్వహిస్తున్నారు. ఈ సభలకు టీడీపీతో పాటు జనసేన నేతల, కార్యకర్తలు కూడా హాజరవుతున్నారు. ఇక టీడీపీ-జనసేన కలిసి ఉమ్మడి బహిరంగ సభలు కూడా నిర్వహిస్తున్నాయి. ఇటీవల తాడేపల్లిగూడెంలో జెండా పేరుతో టీడీపీ-జనసేన కలిసి భారీ బహిరంగ సభ నిర్వహించాయి. ఈ సభలో చంద్రబాబుతో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. అలాగే మంగళగిరిలో ఇటీవల జయహో బీసీ పేరుతో బహిరంగ సభ నిర్వహించగా.. ఈ సభలో చంద్రబాబు, పవన్ కలిసి బీసీ డిక్లరేషన్ ప్రకటించారు. అయితే చంద్రబాబు, పవన్ కలిసి మరిన్ని బహిరంగ సభలకు చేస్తున్నారు. అందులో భాగంగా ఈ నెల 17వ తేదీన చిలకలూరిపేటలో భారీ బహి రంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభలో ఉమ్మడి మేనిఫెస్టోను ప్రకటించనున్నారు. అలాగే పలు కీలక ప్రకటనలు కూడా చేయనున్నారు .దీంతో ఈ సభకు భారీగా జనసమీకరణ చేయాలని టీడీపీ, జనసేన భావిస్తున్నాయి. ఈ క్రమంలో సభలకు జనాలను తరలించేందుకు అద్దె బస్సులు ఇవ్వాల్సిందిగా ఏపీఎస్ఆర్టీసీకి ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఇవాళ లేఖ రాశారు. చిలకలూరిపేటలో తలపెట్టిన టీడీపీ, జనసేన ఉమ్మడి సభకు బస్సులు ఇవ్వాలని ఆర్టీసీ ఎండీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. అధికార వైసీపీ సభలకే ఆర్టీసీ బస్సులను ఇస్తున్నారని, ప్రతిపక్షాల సభలకు ఎందుకు ఇవ్వడం లేదని ఇందులో ప్రశ్నించారు. ప్రతిపక్షాల పట్ల విపక్షపూరితంగా వ్యవహరిస్తే న్యాయపోరాటానికి సిద్దమని హెచ్చరించారు. ఈ సభకు లక్షలాదిగా స్వచ్ఛంధంగా ప్రజలు తరలివస్తారని, వాళ్లు తిరిగి ఇంటికి వెళ్లాలంటే రవాణా సౌకర్యం అత్యవసరమని అన్నారు. గతంలో అనేకసార్లు టీడీపీ సభలకు అద్దె బస్సులు కావాలని కోరినా ఇవ్వలేదని, వైసీపీ సభల కోసం మాత్రం కేటాయించారని తెలిపారు. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో తగదన్నారు. బస్సులు అద్దెకు ఇవ్వకపోతే ఎన్నికల సంఘాన్ని లేఖ రాస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు. తమ సభలకు బస్సులు కేటాయించకపోతే ఆర్టీసీ ఎండీ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటారని అచ్చెన్నాయుడు వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో తప్పు చేసిన ఇతర అధికారుల మాదిరిగానే ఆయన మూల్యం చెల్లించు కుంటారని అన్నారు. అందరినీ సమానంగా చూడాలని తాము కోరుతు న్నామన్నారు. బస్సులు ఇవ్వకపోతే న్యాయ స్థానాలను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. కాగా గురువారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయానికి నాదెండ్ల మనోహర్ వచ్చారు. టీడీపీ, జనసేన ఉమ్మడి సభ నిర్వహణపై అచ్చెన్నా యుడితో చర్చించారు. అనంతరం ఇరువురు కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

# రాజ్యసభకు సుధామూర్తి..

(మొదటిపేజీ తరువాయి)

విషయమన్నారు. సామాజిక సేవలో సుధా మూర్తిది స్ఫూర్తిదాయక ముద్ర అని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్య సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. సుధామూర్తి లాంటి వ్యక్తి రాజ్యసభలో ఉండటం నారీ శక్తికి ఒక శక్తివంతమైన నిదర్శనం అని కొనియాడారు. ఎగువ సభకు నామినేట్ అయిన సుధామూర్తికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రపతి కోటాలో ఆమె పెద్ద సభలో అడుగు పెట్టబోతున్నారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధా మూర్తి చేసిన కృషి అపారమైనదని ప్రధాని మోదీ కొనియాడారు. మన దేశం విధిని రూపొందించడంలో మహిళల శక్తి, సామర్థ్యాన్ని ఉదాహరణగా చూపుతుందన్నారు. ఆమెకు ఫలవంతమైన పార్లమెంటు పదవీకాలం కావాలని ఆకాంక్షించారు ప్రధాని మోదీ. ఒక ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన సుధామూర్తి ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఆమె భర్త ఎన్ఆర్ నారాయణ మూర్తి ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు. సుధా మూర్తి రచయిత, దాతృత్వాన్ని నమ్ముతారు. 2006లో ఆమె చేసిన సామాజిక సేవకు గానూ ప్రభుత్వం భారతదేశపు నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీని అందుకున్నారు. 2023లో ఆమెకు భారతదేశపు మూడవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ భూషణ్ కూడా లభించింది.

# ఉద్యోగాల పేరుతో రష్యా మోసం

**న్యూఢిల్లీ,మార్చి 8 :** మంచి జీతం అనగానే ట్రావెల్ ఏజెంట్ మాటలు నమ్మి హైదరాబాద్‌కు చెందిన అస్ఫాన్.. రష్యాలో ఉద్యోగం కోసం వెళ్లాడు. తీరా అక్కడికి వెళ్లాక బలవంతంగా సైన్యం చేర్పించారు. ఆపై ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఆ యువకుడు ప్రాణం విడిచాడు. రష్యాలో ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మానవ అక్రమరవాణాను గుర్తించిన కేంద్రం.. తాజాగా కీలక ప్రకటన చేసింది. ఉక్రెయిన్–రష్యా యుద్ధంలో భారతీయులు పలువురు చిక్కుకున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది. 'రష్యాలో ఉద్యోగాల పేరుతో భారీ మోసాలు జరుగుతున్నాయి. ఉద్యోగాల పేరిట ప్రైవేట్ సైన్యంలో చేరుస్తున్నారు. అలాంటి వాళ్లను గుర్తించి వెనక్కి రప్పించే ప్రయత్నంలో ఉన్నాం' అని విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరిపిన సోదాల్లో ఈ మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్ గుర్తించినట్లు తెలిపింది కేంద్రం. మోసకారి మాటలతో రష్యా ప్రైవేట్ సైన్యంలో భారతీయుల్ని చేరుస్తున్న ఏజెంట్లను సీబీఐ గుర్తించిందని.. పలువురిపై కేసులు కూడా నమోదు చేసిందని కేంద్రం తెలిపింది. రష్యాలో ఉద్యోగాల పేరిట.. ఏజెంట్ల ఇచ్చే మోసపూరిత ప్రకటనలు నమ్మొద్దంటూ అప్రమత్తం చేసింది కేంద్రం. ఈ ముఠాలు 35 మంది భారతీయుల్ని రష్యాకు తరలించినట్లు తెలుస్తోంది. అయితే ఇందులో ఎంతమంది ఉక్రెయిన్ యుద్ధంలో ఉన్నారన్నది స్పష్టత రావాల్సి ఉంది.

# రెండో లిస్ట్‌లో గడ్కరీ పేరు ఉంటుందా

(మొదటిపేజీ తరువాయి)

ఫడ్నవీస్ విలేకరులతో మాట్లాడుతూ.. శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాకరే ప్రతిపక్షాల మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) నుండి గడ్కరీకి లోక్‌సభ టిక్కెట్‌ను ఆఫర్ చేయడంపై విరుచుకుపడ్డారు."గడ్కరీ మా ప్రముఖ నాయకుడు. ఆయన నాగ్‌పూర్ నుండి పోటీ చేస్తారు. అభ్యర్థుల (బీజేపీ) మొదటి జాబితా విడుదలైనప్పుడు మహాయుతి భాగస్వాముల మధ్య (బీజేపీ, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ) చర్చలు జరగలేదు. ఈ చర్చలు పూర్తవ్వగానే గడ్కరీ పేరే ముందుగా (అభ్యర్థుల జాబితాలో) వస్తుంది" అని ఫడ్నవీస్ పేర్కొన్నారు.

ఆంధ్రపత్రిక ఫోటోలు:
సిహెచ్.విజయభాస్కర్









# వాడవాడలా శివనామస్మరణ...



# వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం

## - ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,మార్చి 8 (ఆంధ్రపత్రిక):**శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శుక్రవారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు. అంతకుముందు ఉదయం 6 నుండి 7 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు పుష్కరిణి ఎదురుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 9.45 గంటలకు చక్రస్నానం ఘనంగా జరిగింది. అనంతరం చక్రస్నానం జరిగింది. ఇందులో విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం నిర్వహించారు.



# మహాశివలింగం వద్ద శివరాత్రి వేడుకలు

శివరాత్రి సందర్భంగా భక్తులతో నిండిన నాగసాయి బాబా-నాగమానసాదేవి మందిరం

**విజయవాడ, (గవర్నర్పేట) మార్చి 8 (ఆంధ్రపత్రిక):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం లెనిన్ సెంటర్లోని ఓంశ్రీ షిర్డి నాగసాయి బాబా-నాగమానసాదేవి మందిరంలో మహా శివలింగం వద్ద శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాశివునికి అభిషేకాలు జరిగాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయాన్ని సందర్శించి మహాశివ లింగానికి స్వయంగా విభూతితో అభిషేకాలు నిర్వహించారు. వందలాది రకాల పూలతో మహా శివలింగానికి అలంకరణ చేశారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. తెల్లవారు జాము నుంచే మహాశివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు కొనసాగాయి. హరహర మహాదేవ్ అన్న నినాదాలతో ఆలయం మారుమ్రోగింది. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్వామి వారిని దర్శించుకుని స్వయంగా విభూధి అభిషేకం చేశారు. మందిర వ్యవస్థాపకుడు సుధాస్వామి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా పూజలు చేశారు. చల్లపల్లి బంగ్లా సమీపంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు.




ఆంధ్రపత్రిక ఫోటో:
సిహెచ్.విజయభాస్కర్



మహా శివరాత్రి సందర్భంగా యనమలకుదురులోని ప్రభలు ప్రదక్షిణలు చేస్తున్న శివ భక్తులు..



మహా శివరాత్రి పండుగ సందర్భంగా ఒంగోలులోని సంతపేట శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తాతా ప్రసాద్, బెల్లం సత్య నారాయణ, కుప్పా రంగ సాయి, ఆత్మకూరు బ్రహ్మయ్య, మరియు పలువురు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు...





మహా శివరాత్రి పండుగ సందర్భంగా
ఒంగోలులో కొండమీద శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తాతా ప్రసాద్, బెల్లం సత్య నారాయణ, కుప్పా రంగ సాయి, ఆత్మకూరు బ్రహ్మయ్య, మరియు పలువురు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు...





మహా శివరాత్రి పండుగ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గం తర్లుపాడు మండలం కేతగుడిపి గ్రామం శ్రీ కేదర నాదేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి మరియు వారి సతీమణి చందన



Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com